నవతెలంగాణ 1
మెదక్
సోమవారం | 25 నవంబర్ 2024 | www.navatelangana.com

విజయోత్సవాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

-జిల్లా కలెక్టర్ ఎం మన్ చౌదరి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా ఈనెల 25 సోమవారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో సాంస్కృతిక కళా ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి ఆదివారం ఒక ప్రకటనలో ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరై ఈ ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో సీనియర్ కళాకారులు అంతడుపుల నాగరాజు బృందం 80 మంది సభ్యులు 35 మంది మహిళలు 45 మంది పురుషులు గల కళాబృందం పాల్గొంటారని, తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రత్యేక కళా ప్రదర్శన చేస్తారని అన్నారు. కళా ప్రదర్శన కోసం ప్రత్యేక వేదికను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీక్షకుల కోసం ప్రత్యేక ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని కళా ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.

తొగుట మండలంలో పర్యటించిన అడిషనల్ కలెక్టర్

-గడువులోపు కులగణన సర్వే డేటా ఎంట్రీ పూర్తి చేయాలి.
- అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) అబ్దుల్ హమీద్.



నవతెలంగాణ- తొగుట

గడువులోపు కులగణన సర్వే డేటా ఎంట్రీ పూర్తి చేయాలని అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) అబ్దుల్ హమీద్ అధికారులను ఆదేశించారు. ఆదివారం స్పెషల్ క్యాంపైన్ డే సందర్భంగా మండలంలో పర్యటించారు. వెంకట్రావుపేట 134,135 పోలింగ్ బూతులను సందర్శించి, ఓటర్ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయలలో కులగనన సర్వే డేటా ఎంట్రీ పరిశీలించారు. అధికారులకు, సిబ్బందికి తగు సూచనలు చేశారు. తర్వాత కార్యాలయ సిబ్బంది నీ డేటా ఎంట్రీ పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయన వెంట తహసీల్దార్ శ్రీకాంత్, అర్ఐ అశోక్ రాజ్, ఎంపీవో, ఇరు శాఖల సిబ్బంది, బీఎల్ఓలు వీణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

అతివేగంతో బైక్‌ను ఢీకొట్టిన లారీ..

వ్యక్తి మృతి



నవతెలంగాణ-కొండాపూర్

నిర్లక్ష్యంగా, అతివేగంతో వచ్చిన లారీ.. బైక్‌ను ఢీకొట్టడంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన మల్లెపల్లి గ్రామ శివారులో ఆదివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శంకర్పల్లి మండలం గాజుల గూడెం గ్రామానికి చెందిన వడ్డిపల్లి రాజు(36) తన బైక్‌పై రాజంపేటలో గల బంధువుల ఇంటికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో మల్లెపల్లి గ్రామ శివారులో సాన్విత కంపెనీ వద్ద మల్లేపల్లి నుంచి గొల్లపల్లి వెళ్తున్న ఓ లారీ అతివేగంగా వచ్చి రాజు బైక్‌ను ఢీకొట్టింది. దాంతో వాహనాన్ని ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని భార్య లావణ్య ఫిర్యాదు మేరకు కొండాపూర్ ఎస్సై హరి శంకర్ గౌడ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

అధికారుల అలసత్వం.. గంజాయి ఆనవాళ్లు..!

-ఇల్లంతకుంట మండలంలో పట్టుబడిన మండల యువకుడు
-అరికట్టడంలో అధికారులు విఫలమని విమర్శలు
నవతెలంగాణ-బెజ్జంకి

అధికారుల అలసత్వం వల్ల మండలంలో గంజాయి ఆనావాళ్లు అయా గ్రామాలకు వేర్లుగా విస్తురిస్తున్నాయి. దీంతో యువత జీవితాలు చిన్నాభిన్నమవుతున్నాయి. ఎన్నో ఏళ్లుగా మండలంలో గంజాయి విక్రయాలు సాగుతున్నాయని ప్రజలు అవేదన వ్యక్తం చేస్తున్నా..సంబంధిత అధికారులు గంజాయి విక్రయాలు, వినియోగాన్ని అరికట్టడంలో పూర్తిగా విఫలమయ్యారనే వాదనలు ప్రజల్లో వినిపిస్తున్నాయి. దీనికి నిదర్శనం మండలంలోని గుండారం గ్రామానికి చెందిన యువకుడు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో గంజాయి రవాణ చేస్తూ 23న రాత్రి సమయంలో పట్టుబడడం కలకలంరేపింది. గంజాయి వల్ల యువత జీవితాలు చిన్నాభిన్నమవుతున్నాయని..ఇట్పటికైనా సంబంధిత అధికారులు ప్రత్యేక నిఘా పెట్టి గంజాయిని నివారించాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

వలలో చిక్కిన కొండ చిలువ..



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువులో ఆదివారం చేపలు పడుతున్న మత్స్యకారులకు భారీ కొండ చిలువ వలలో చిక్కుకుంది. చేపల వలలో కొండ చిలువ కనబడటంతో మత్స్యకారులకు భయాందోళన చెందారు. వలలో ఉన్న కొండ చిలువ ను కట్ట పైకి తీసుకువచ్చి ఫారెస్ట్ అధికారులకు సమాచా రం అందించగా అక్కడకు చేరుకున్న అధికారులు కొండ చిలువను బంధించారు. కొండ చిలువను దగ్గరలోని అడవులో విడిచి పెట్టనున్నట్లు తెలిపారు.



కొల్గుర్ గ్రామ జట్టు విజయం పట్ల హర్షం

-వాలీబాల్ టీమ్‌ను సన్మానించిన మాజీ ఎంపీటీసీ
నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

గజ్వేల్ లో నిర్వహించిన ఈషా ఫౌండేషన్ జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో కొల్గుర్ గ్రామ జట్టు విజయం సాధించడం సంతోషకరమని గ్రామ మాజీ ఎంపీటీసీ గొడుగు జ్యోతి స్వామి అన్నారు. ఆదివారం గెలుపొందిన జట్టును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ లో నిర్వహించిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో కొల్గుర్ గ్రామ జట్టు గెలుపొందడం గ్రామస్తులను ఎంతో సంతోషపరిచిందన్నారు. వచ్చే నెల డిసెంబర్ 01 రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు కొల్గారు గ్రామం టీం సెలెక్ట్ కావడం జరిగిందన్నారు. ఫస్ట్ ప్రైజ్ అండ్ మనీ ప్రైస్ గెలుచుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రస్థాయిలో గెలిచిన వారు నేషనల్ స్థాయికి తీసుకువెళ్లడం జరుగుతుందని, నేషనల్ స్థాయిలో గెలిచిన వారికి 5 లక్షల మనీప్రైస్ ఉంటుందన్నారు. నేషనల్ స్థాయిలో గ్రామ జట్టు గెలుపొతుందని ఆశ భావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కెప్టెన్ ఏసురాజు, గొడుగు వంశీ, గొల్ల స్వామి, మల్లం సురేందర్, సతయ్య, యాదయ్య, రాములు, కొండల్ రెడ్డి, పాల్గొన్నారు.




చిన్ననాటి స్నేహితునికి సాయం

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం అంతకపేట గ్రామానికి చెందిన కామాద్రి మహేందర్ గత కొన్ని రోజుల కిందట నిర్మాణంలో ఉన్న ఇంటికి నీళ్ల పడుతూ ప్రమాదవశాత్తు కింద పడి తీవ్ర గాయాల పాలయ్యాడు. విషయం తెలుసుకున్న 1997-1998 బ్యాచుకు చెందిన స్నేహితులు రూ.7వేలు ఆర్థిక సాయం ఆదివారం అందించారు. ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి, కోటసత్యం, ఉన్నారు.

సింగూరు చౌరస్తాలో బ్రిడ్జి నిర్మించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

సింగూరు చౌరస్తాలో బ్రిడ్జి నిర్మించాలని జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కాశపాగ ఇమ్మయ్యప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల పరిధిలోని తాడ్దాన్‌పల్లి చౌరస్తా వద్ద బ్రిడ్జి నిర్మించాలని గతంలో అనేక సార్లు ఉమ్మడి పుల్కల్ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ధర్నాలు చేశారని గుర్తు చేశారు. అయినప్పటికీ జాతీయ రహదారి సంస్థ నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తున్నదని మండపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉమ్మడి పుల్కల్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, వార్డు సభ్యులు తీర్మానం చేసి కలెక్టర్ కార్యాలయంలో కూడా అందజేశారన్నారు. అప్పటి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి కేంద్ర మంత్రులకు, కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసినట్టు గుర్తు చేశారు. ఉమ్మడి పుల్కల్ మండలం నుంచి ప్రతిరోజు వేల మంది సంగారెడ్డికి రాకపోకలు సాగిస్తుంటారన్నారు. ఈ క్రమంలో రోడ్డు దాటుతుండగా ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయే అవకాశం ఎక్కువగా ఉన్నదన్నారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చొరవ చూపి.. తాడ్దన్ పల్లి చౌరస్తా లో బిర్జిని నిర్మించాలన్నారు. అలాగే సుల్తాన్ పూర్, చెక్రియల్ గ్రామంలో కూడా బ్రిడ్జి నిర్మించాలన్నారు.

ప్రశ్నార్థకంగా.. కో-ఆర్డినేటర్ల భవితవ్యం..



- సుమారు 15 ఏళ్లుగా విధులకు ఎదురుచూపులు
- వేల మంది కో ఆర్డినేటర్ల దుర్భర దుస్థితి
- విధుల్లోకి తీసుకోవాలని ప్రభుత్వాలకు విజ్ఞప్తి

నవతెలంగాణ-బెజ్జంకి

వయోజన విద్యా కేంద్రాలు గత ఎన్నో ఏళ్లుగా తెరుచుకోవడం లేదు. గ్రామ, మండల స్థాయిల్లో అక్షరాస్యత కార్యక్రమాల విధులను నిర్వహిస్తున్న మండల కో-ఆర్డినేటర్లు(ఎంసీఓ), గ్రామ కో-ఆర్డినేటర్ల(వీసీఓ) భవితవ్యం కేంద్ర ప్రభుత్వ అనాలోచితమైన నిర్ణయం వల్ల ప్రశ్నార్థకంగా మారింది. సాక్షర భారత్ ద్వారా అక్షరాస్యత కార్యక్రమాల అమలు కొనసాగిస్తారనే ఆశలు మళ్లీ చిగురించాయి.

> నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన సాక్షార భారత్ కార్యక్రమంపై పూర్తిగా నీలినీడలు అలుము కున్నాయి. అక్షరాస్యత తక్కువగా ఉన్న రాష్ట్రాల్లో వయోజ విద్యా శాఖ సాక్షర భారత్ పథకంలో వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే కార్యక్రమాలను కేంద్రం పక్కనపెట్టింది. దీంతో ఏళ్లుగా అమలవుతున్న సాక్షర భారత్ కార్యక్రమాలు సందిగ్ధంలో పడి కో-ఆర్డినేటర్ల జీవనం ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి ఆదుకోవాలని కో-ఆర్డినేటర్లు విజ్ఞప్తి చేస్తున్నారు.

-కో ఆర్డినేటర్ల జీవనం చిన్నాభిన్నం

స్వచ్ఛంద కార్యకర్తలుగా తక్కువ వేతనాలతో ఏళ్లుగా అక్షరాస్యత కార్యక్రమాలతో పాటు ప్రభుత్వం అమలు చేసే సర్వేలు,ఇతరత్రా కార్యక్రమాల అమలులో ఎంసీఓలు, వీసీఓలు తమదైన శైలిలో సేవలను అందించారు. ప్రస్తుతం సాక్షరభారత్ పథకాన్ని పక్కన పెట్టడంతో తమ కుటుంబాలు ఆర్థిక ఇక్కట్లతో ఛిన్నాబిన్నమయ్యాయని కో-ఆర్డినేటర్లు పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని యథావిధిగా కేంద్ర ప్రభుత్వం కొనసాగించేల చొరవ చూపాలని జోడో యాత్రలో జాతీయ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి, హాత్ సే జోడో యాత్రలో అప్పటి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి కో ఆర్డినేటర్లు వినతిపత్రాలందజేశారు. దీంతో సాక్షర భారత్ కో ఆర్డినేటర్లల కొనసాగిస్తారనే ఆశలు చిగురించాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను రాష్ట్ర కో ఆర్డినేటర్లు మార్యదపూర్వకంగా కలిసి వయోజన విద్య కేంద్రాలను తిరిగి కొనసాగించేల చోరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.

-కో-ఆర్డినేటర్ల భవితవ్యం ప్రశ్నార్థకం

కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని సాక్షరభారత్ పథకం అమలు ప్రశ్నార్థకంగా మారింది. ఈ పథకంలో కొనసాగిన వయోజన విద్యా కేంద్రాలు, కో-ఆర్డినేటర్ల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఈ పథకాన్ని కొనసాగించని కారణంగా ప్రస్తుతం సాక్షర భారత్ కేంద్రాల వీసీఓలు, ఎంసీఓలు ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్నారు.

కేంద్రాలను పునః ప్రారంభించాలి



మళ్లీ యథావిధిగా వయోజన విద్య కేంద్రాలను పునః ప్రారంభిస్తుందని ఎన్నో ఏళ్లుగా ఆశలతో ఎదురుచూస్తున్నాం. గతంలో ప్రభుత్వాలు అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యవంతులను చేశాం. గత 15 ఏళ్లుగా కుటుంబాలు గడువగా దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నాం. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చోరవ చూపి వయోజన విద్య కేంద్రాలను ప్రారంభించి ఎంసీఓ, వీసీఓలను విధుల్లోకి తీసుకుని ఆదుకోవాలని విజ్ఞప్తి.

-దొగ్గల ఉదయ్ కుమార్, ఎంసీఓ, బెజ్జంకి

నిలోఫర్‌లో శేఖాపూర్ చిన్నారి కిడ్నాప్

- ఆసుపత్రిలోనే పనిచేస్తానని నమ్మబలికి చిన్నారిని ఎత్తుకెళ్లిన మహిళ
- ఐదు గంటల్లో కేసు చేధించిన పోలీసులు
- కర్నూలు వద్ద మహిళ పట్టివేత



నవతెలంగాణ-జహీరాబాద్

హైదరాబాదులోని నిలోఫర్ ఆసుపత్రి నుంచి జహీరాబాద్ శేఖాపూర్‌కు చెందిన నెల రోజుల వయ సున్న శిశువు(బాబు) కిడ్నాప్ అయ్యాడు. శేఖాపూర్‌కు చెం దిన గఫూర్, హసీనా బేగంలకు నెల రోజుల క్రితం బాబు పుట్టాడు. ఆ బాలుడికి జాండీస్ రావడంతో స్థానిక డాక్టర్ల సూచనతో 27 రోజుల క్రితం హైదరాబాద్ నిలోఫర్ ఆసు పత్రికి తీసుకొ చ్చారు. ఎమర్జన్సీ వార్డులో చికిత్సను అంది ంచిన వైద్యులు ఆ శిశువు ఆరోగ్యం కుదుటపడటంతో శనివా రం డిశ్చార్జ్ చేశారు. మందులు రాసిస్తే.. సాయంత్రం 4:30 గంటల ప్రాంతంలో మందులు తీసుకోవడానికి ఆ శిశువు అమ్మమ్మ ఫార్మసీ వద్ద లైన్‌లో నిలబడ్డారు. ఆ పసికందుతో కూర్చున్న తల్లి హసీనా వద్దకు వచ్చిన ఓ గుర్తు తెలియని మహిళ వచ్చి.. తన కు తాను ఆసుపత్రిలో పని చేస్తానంటూ పరిచయం చేసుకుంది. ఇంతలో సంతకం పెట్టాలంటూ హసీనాను ఆమె తల్లి పిల వగా.. అక్కడున్న మహిళ మీరు సంతకం పెట్టిరండి మీ బాబును నేను ఎత్తుకొని కూర్చు ంటానని నమ్మబలికింది. ఆసుపత్రిలో పని చేసే మహిళే కదా అని నమ్మిన ఆమె.. ఆ శిశువును ఆమెకు ఇచ్చి సంతకం పెట్ట డానికి వెళ్లింది. తిరిగి వచ్చేలోపే ఆ మహిళ శిశువును అపహరించింది. బాధిత తల్లి వెంటనే స్థానిక నాంపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. సైఫాబాద్ ఏసీపీ సంజయ్ కుమార్ పర్యవేక్షణలో నాంపల్లి ఇన్‌స్పెక్టర్ అప్పలనాయుడు ఆధ్వర్యంలో ఆ శిశువును వెతకడానికి నాలుగు బృందాలను రంగంలోకి దింపారు.

కర్నూలు వద్ద ఆచూకీ లభ్యం..

ఆసుపత్రి నుంచి కిడ్నాప్ అయిన శిశువు ఆచూకీ కర్నూ లులో లభ్యమైంది. ఐదు గంటల్లో నాంపల్లి పోలీసులు ఈ కేసును ఛేదించారు. నిందితురాలు ముందుగా ఆసుపత్రి నుంచి దాదాపు 3 కి.మీ ఆటోలో ప్రయాణించి.. ఆ తర్వాత తనకోసం ద్విచక్ర వాహనంపై ఎదురు చూస్తున్న వ్యక్తితో వెళ్లి ంది. అనంతరం ద్విచక్ర వాహనం దిగి మరో వాహనంలో ఆ శిశువును తీసుకొని వెళ్లిపోయింది. సీసీపుటేజ్‌లో కనిపిం చిన ద్విచక్ర వాహనం నంబర్ ఆధారంగా పోలీసులు దర్యా ప్తు మొదలు పెట్టారు. గద్వాల పోలీసుల సహకారంతో కర్నూలు వద్ద వాహనాన్ని పట్టుకున్నారు. కాగా ఎత్తుకెళ్లిన శిశువుతో పాటు ఆ కిడ్నాపర్లతో మరో శిశువు కూడా ఉంది. అయితే ఇది పిల్లలని ఎత్తుకెళ్లే మాఫియానా లేక ఆ కిడ్నాప ర్లతో ఉన్న మరో శిశువు ఎవరనేది తెలియాల్సి ఉంది. శిశువుతోపాటు ఆ కిడ్నాపర్లను నాంపల్లి పోలీసులు కర్నూలు నుంచి హైదరాబాద్‌కు తీసుకొస్తున్నారు.

గజ్వేల్ డివిజన్ కార్మికుల మహా సభ

-గజ్వేల్‌లో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సభ



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

గజ్వేల్‌లో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ మహాసభ కార్మికుల సమస్యలపై పోరాటం చేసేందుకే జరిగిందని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య అన్నారు. ఆదివారం గజ్వేల్ డివిజన్ మహాసభ డప్పు పర్శరాములు అధ్యక్షతన షాదిఖాన ఫంక్షన్ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ డివిజన్ పరిధిలో కార్మికుల సమస్యల పైన చర్చించి, నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. భవిష్యత్తులో ప్రతి కార్మికుడికి న్యాయం చేసే దిశగా అడుగులు వేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. జనవరిలో రాష్ట్ర మహాసభలు 4, 5 తేదీలలో జరగబోతున్నాయన్నారు. దానికి జిల్లలో ఉన్నటువంటి ప్రతి కార్మికుడు కదిలి రావాలని కోరడం జరిగిందన్నారు. నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా టీజీ ఎస్పీడీసీఎల్ కంపెనీ అధ్యక్షులు సింగిరెడ్డి చంద్ర రెడ్డి, టీజీ యూఈఈయూ సీఐటీయూ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ గుంటిపల్లి సధాకర్ హాజరయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి రామగౌని రవికుమార్ గౌడ్, ఉపాధ్యక్షులు బండ్ల స్వామి, సిరినేని భూపతి రాజు, ఉపాధ్యక్షులు ఎ.కవిత , తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ అభివృద్ధికి నిధుల కోసం మంత్రికి వినతి

-మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మున్సిపల్ అభివృద్దే ప్రథమ కర్తవ్యంగా భావిస్తూ రాష్ట్ర దేవదాయ,అటవీ,పర్యావరణ శాఖ,జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖను మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ కలిసి అభివృద్ధికి నిధులు ఇవ్వాలని వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా జ్యోతి కృష్ణ మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధిని కాంక్షిస్తూ, రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా అభివృద్ధి చేయుటకు అవసరమైన మరిన్ని నిధులను మంజూరు చేయాలని మంత్రి కొండా సురేఖను కోరినట్లు తెలిపారు. మున్సిపల్ అభివృద్ధికి అవసరమైన నిధులను మంజూరు చేయడానికి మంత్రి కొండా సురేఖ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అనంతరం తూప్రాన్ మున్సిపల్ అభివృద్ధి కొరకు నిరంతరం అహర్నిశలు కృషి చేస్తున్న, జ్యోతి కృష్ణ ను మంత్రి కొండా సురేఖ అభినందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జిన్నా భగవాన్ రెడ్డి, రాములుగారి శ్రీశైలం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మతోన్మాద రాజకీయాలను వ్యతిరేకించండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు
- మతోన్మాద అంశంపై సీపీఐ-సీపీఐ(ఎం)ఆధ్వర్యంలో జిల్లా సదస్సు
- మతోన్మాదం అంతం కోసం బీజేపీని తరిమికొడదాం
- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు ఎండి.యూసుఫ్



నవతెలంగాణ-సంగారెడ్డి

బీజేపీ మతోన్మాద రాజకీయాలను వ్యతిరేకించాలని, బీజేపీ నియంతృత్వ పాలనపై పోరాటాలు చేస్తామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు.మతోన్మాద అంశంపై సీపీఐ-సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో స్థానిక జిల్లా కార్యాలయలంలో ఆదివారం జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు చుక్క రాములు హాజరై మాట్లాడుతూ.. మతపరమైన విభేదాలు పెంచేందుకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ తీవ్ర ప్రయత్నం చేస్తున్నాయని.. మతోన్మాద, విద్వేష శక్తుల నుంచి తెలంగాణను రక్షించుకుం దామన్నారు. మత సాంప్రదాయాలను గౌరవిస్తూ, కులం పేరుతో, మతం పేరుతో జరిగే దాడులను అరికట్టేందుకు కమ్యూనిస్టు పార్టీలుగా అగ్ర భాగాన నిలవాలని పిలుపు నిచ్చారు. ప్రజలను ఐక్యం కాకుండా మతం పేరుతో విచ్ఛి న్నం చేసి తన రాజకీయ స్వలాభం కోసమే బీజేపీ ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. మెదక్ జిల్లాలో కూడా ఒక వర్గం మరో వర్గంపై దాడులకు మతోన్మాదులు ఉసిగొల్పారన్నారు. ఈ దాడులను ఎదుర్కోవాలన్న, ప్రజలకు రక్షణగా నిలవాలన్నా, వారి సమస్యల పరిష్కారం కోసం పాలకవర్గాన్ని ఎదిరించి పోరాడేది ఎర్రజెండా, వామపక్ష పార్టీలే అన్నారు. భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మారుస్తామని చెబుతూ అంబానీ, ఆదాని లాంటి బడాబాబులు మాత్రం అత్యంత ధనికులుగా మారుతున్నారన్నారు. బీజేపీ మతాలను అడ్డుపెట్టుకొని మత విధ్వంసాలు సృష్టిస్తున్నదని, రాష్ట్రంలో కులాల పేరిట విభజించి విభేదాలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు ఎండి.యూసుఫ్ మాట్లా డుతూ.. మతోన్మాదం అంతం కావాలంటే బీజేపీని తరిమికొ ట్టాలన్నారు. పౌరుల హక్కులను కాలరాస్తున్నదని, గత పదేండ్లుగా పేదరికం, దారిద్ర్యం, నిరుద్యోగం చాలా పెరిగి పోయిందన్నారు. రోజురోజుకు నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుతున్నా నియంత్రణా చర్యలు తీసుకోవడంలో విఫలమయిందన్నారు. జమిలి ఎన్నికలను తీసుకువచ్చే కుట్రలు చేస్తున్నారన్నారు. ఈ సదస్సులో సీపీఐ, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శిలు జలాలొద్దీన్, జయరాజు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్లేశం, రాజయ్య, రాంచందర్, సాయిలు, నర్సింలు, నాయకులు యాదగిరి, విద్యాసాగర్, నాగేశ్వర్ రావు, మహిపాల్, కృష్ణ, సీపీఐ నాయకులు మహ బూబ్‌ఖాన్ పాల్గొన్నారు.

నలుగురు అంతర్రాష్ట్ర దొంగల అరెస్ట్

- ట్రాన్స్ఫార్మర్ దొంగలను చాకచక్యంగా పట్టుకున్న రాయపోల్ పోలీసులు
- సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్లలో నిందితులపై కేసులు
- నలుగురు నిందితులు రిమాండ్ కు తరలింపు
- గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి

నవతెలంగాణ-రాయపోల్

గత కొద్ది రోజులుగా ట్రాన్స్ఫార్మర్ కాయిల్స్ , ఆయిల్ దొంగతనం చేస్తూ సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్ లలో కేసులు నమోదైన కరుడుగట్టిన నలుగురు అంతర్రాష్ట్ర దొంగలను రాయపోల్ పోలీసులు చాకచక్యంగా పట్టుకొని అరెస్టు చేసి రిమాండ్ తరలించడం జరిగిందని గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి అన్నారు. ఆదివారం రాయపోల్ పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ పోలీసులు రామారం గ్రామ శివారులో ఉదయం తెల్లవారుజామున 4:00 గంటల సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా నలుగురు వ్యక్తులు కారులో వచ్చి అనుమానాస్పదంగా తిరుగుతుండగా వారిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టగా గ్రామాలకు దూరంగా వ్యవసాయ పొలాలు, రోడ్డు పక్కన ఉండే ట్రాన్స్ఫార్మర్ల నుంచి కాయిల్స్, ఆయిల్ దొంగతనం చేస్తారని నేరాలు ఒప్పుకోవడం జరిగింది. పూర్తిస్థాయిలో విచారణ చేపట్టగా నిందితులు గతంలో బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు నేరాలు, గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు నేరాలు, రాయపోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు నేరాలు, కొమురవెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు నేరాలు, జగదేపూర్-3, దౌల్తాబాద్-2, కుకునూరు పల్లి -1, ములుగు -1, నేరాలు నమోదయ్యాయి. ఇట్టి నేరాలలో దొంగలించిన ఆయిల్ , కాయిల్స్ ను పట్టణంలోని ఆదేశ్ అనే వ్యక్తికి అమ్ముతామని తెలిపారు. ప్రస్తుతం ఆదేశ్ పరారీలో ఉన్నారు. నలుగురు నిందితులు జెసపీ డ్రైవర్ లుగా పనిచేస్తూ ఇలాంటి నేరాలకు పాల్పడుతున్నారు. నిందితులు హర్యానా రాష్ట్రం మేవాట్ జిల్లా బందాస్ మండల కేంద్రానికి చెందిన జుబేర్ ఖాన్, రాజస్థాన్ రాష్ట్రం భారత్ పూర్ జిల్లా జుర్హార గ్రామానికి చెందిన ఫజర్, రాజస్థాన్ రాష్ట్రం భరత్ పూర్ జిల్లా జుర్హార గ్రామానికి చెందిన జాహిద్, హర్యానా రాష్ట్రం ముళాయి జిల్లా పల్వాల్ మండలం టొంక గ్రామానికి చెందిన ఇర్షద్. ఈ నలుగురు నిందితులను అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. నిందితుల వద్ద నుంచి ఒక కారు, నాలుగు మొబైల్ ఫోన్లు, ఒక గడ్డపార, రెండు పానాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అలాగే ఈ కేస్ చేధనలో కృషిచేసిన తొగుట సీఐ షేక్ లతీఫ్, రాయపోల్ ఎస్సై రఘుపతి, కుకనూరుపల్లి ఎస్సై శ్రీనివాస్, జగదేపూర్ ఎస్సై చంద్రమోహన్, బేగంపేట ఏఎస్సై అమృత్, కుకునూరు పల్లి కానిస్టేబుల్ రమేష్, బేగంపేట కానిస్టేబుల్లు కనకరాజు, సత్యనారాయణ, రాయపోల్ కానిస్టేబుల్లు స్వామి,సోమయ్య, సిద్దిపేట ఐటిసెల్ శ్రీకాంత్ వీళ్లను సిద్దిపేట సీపీ అనురాధ ప్రత్యేకంగా అభినందించి రివార్డులు ప్రకటించారు. ఇదే తరహాలో నేర పరిశోధనలో నిరంతరం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తొగుట సిఐ షేక్ లతీఫ్,రాయపోల్ ఎస్సై విక్కుర్తి రఘుపతి, బేగంపేట ఏఎస్ఐ అమృత్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలల బలోపేతం అత్యంత ఆవశ్యం..

- టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేట

ప్రభుత్వ విద్య బలోపేతం కావాలంటే ప్రాథమిక పాఠశాలల బలోపేతం అత్యంత ఆవశకమని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం సిద్దిపేట పట్టణంలో టీఎస్ యూటీఎఫ్ ఐదవ మహాసభలు ఘనంగా జరిగాయి. మహాసభల ప్రారంభంలో ఎస్‌టీఎఫ్ఐ, టీఎస్ యూటీఎఫ్ జెండాలను సీనియర్ నాయకులు సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు ఎస్కే వలిహమ్మద్ ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రతి ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుని నియమించాలని 2014 నుంచి డిమాండ్ చేస్తున్నప్పటికీ నేటి వరకు నెరవేరడం లేదని, ఈ ప్రభుత్వమైనా చొరవ చూపి తరగతికి ఒక ఉపాధ్యాయుని నియమించాలని డిమాండ్ చేశారు. అలా చేస్తేనే తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకం కలుగుతుందని అన్నారు. ప్రస్తుతం ఉన్న ఖాళీలను మరొక డీఎస్సీలో నియామకం చేసి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు నియమించి ప్రభు త్వ విద్యారంగాన్ని కాపాడాలని కోరారు. అనంతరం ఎన్నికల అధికారిగా మహాసభలకు విచ్చేసిన రాష్ట్ర కార్యదర్శి ఏ వెంకట్ మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సమానమైన పనికి సమాన వేతనం అందక నిర్లక్ష్యానికి గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్రంలో పనిచేస్తున్న కేజీబీవీ ఉపాధ్యాయుల అందరికీ మినిమం టైం స్కేలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా విద్యార్థుల మానసిక వికాసానికి ఆటంకంగా మారిన గురుకులాల పని వేళలను మార్పు చేయాలని డిమాండ్ చేశారు. తద్వారా గురుకులాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులపై ఒత్తిడి తగ్గించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్కే వలి, జిల్లా ప్రధాన కార్యదర్శి తప్పెట్ల యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షులు చిర్ర యాదగిరి, కోశాధికారి ఎం కృష్ణ, కేజీబీవీల కార్యదర్శి సావిత్రి, నాగదేవత, హర్షియా, జిల్లా కార్యదర్శిలు జి వెంకట కిరణ్, ప్రశాంత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం అంతక పేట గ్రామంలోని జడ్‌పీహెచ్ఎస్ పాఠశాలలో 2000-2001 ఏడాదికి చెందినటువంటి పదో తరగతి విద్యార్థులంతా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. 23 ఏండ్ల తర్వాత కలిసిన వీరంతా ఆడి, పాడి ఆహ్లాదంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

జిల్లా స్థాయిలో పిచెర్యాగడి విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-జహీరాబాద్



సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి బాలల వైజ్ఞానిక ప్రదర్శనలో కోహిర్ మండలంలోని పిచెర్యాగడి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. సాంస్కృతిక కార్యక్రమంలో విద్యార్థిణులు స్వాతి, స్నేహ, సీమ, భవాని, సన, శ్రీనిధి, సంజన, వైష్ణవి, సంధ్య, నందిని, డి భవాని, పి.జి వైష్ణవి పాల్గొని చక్కటి కోలాట ప్రతిభను కనబర్చారని పాఠశాల ప్రధానోపా ధ్యాయులు పి.సురేష్ తెలిపారు. దాంతో అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌లు వారిని మెచ్చుకొని అభినందించారన్నారు. ఆ విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు అభినందిస్తూ.. కోలాట ప్రతిభను నేర్పించిన పాఠశాల మాజీ విద్యాకమిటీ చైర్మెన్ కె.కృష్ణను అభినందించారు.

కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటా

నవతెలంగాణ-జహీరాబాద్



కార్యకర్తలకు ఎల్లవేళల అండగా ఉంటానని ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. స్థానిక వాసవి కళ్యాణ మండపంలో ఆదివారం జరిగిన హన్మంత్ పంతులు కుమారుడి వివాహ వేడుకలో ఎమ్మెల్యే పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నామ రవికిరణ్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్, యువ నాయకులు ముర్తుజా, వార్డు అధ్యక్షులు నరేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గెస్ట్ ఫ్యాకల్టీ కోసం దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ సాంఘిక సంక్షేమ సింగూర్ గురుకుల పాఠశాలలో గెస్ట్ ఫ్యాకల్టీ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రధానోపాధ్యాయులు జి. ఆగమయ్య తెలిపారు. టీజీడబ్ల్యూఆర్ఎస్ సింగూర్ పాఠశాలలో 8, 9 ,10 తరగతిలకు భౌతిక శాస్త్రం బోధించడానికి గెస్ట్ ఫ్యాకల్టీ కోసం దరఖాస్తు చసుకోవాలన్నారు. అర్హులైన ఉపాధ్యాయులు తగిన సర్టిఫికెట్లతో సింగూర్ పాఠశాలను సంప్రదించాలన్నారు.

ఘనంగా కాసాల బుచ్చిరెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-సంగారెడ్డి



బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సీడీసీ మాజీ చైర్మెన్ కాసాల బుచ్చిరెడ్డి జన్మదిన వేడుకలను సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొని.. బుచ్చిరెడ్డిని శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజేందర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కొండల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, చింత సాయినాథ్, కౌన్సిలర్ రామప్ప, జీవీ శ్రీనివాస్, విఠల్, విష్ణు, మాసుద్, రామగౌడ్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి బెస్ట్ టీచర్‌గా రేజింతల్ హెచ్‌ఎం

నవతెలంగాణ-న్యాల్‌కల్

ఎస్‌సిఈఆర్ బెస్ట్ ప్రాక్టీసెస్ ఐడెంటిఫైడ్‌కు రేజింతల్ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం సఫియా సుల్తానా రాష్ట్రస్థాయిలో ఎంపికయ్యారు. రేజింతల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో ఎన్నో వినూత్న కార్యక్రమా లను ఆమె చేపడుతున్నారు. పాఠ్యాంశాలను నాటక రూపంలో వీడియో రూపంలో చేస్తూ బోధన సాగిస్తున్నారు. దాంతో ఆమెకు ఈ గౌరవం దక్కింది. ఈ విషయం తెలుసుకున్న రేజింతల్ గ్రామస్తులు, సహచార ఉపాధ్యాయులు, మండల ఉపాధ్యాయులు హెచ్‌ఎంకు అభినందనలు తెలిపారు.

యువత సామాజిక సేవలో పాల్గొనండి

నవతెలంగాణ-రామచంద్రాపురం



తెల్లాపూర్‌లోని జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన 2004 బ్యాచ్ పూర్వ విద్యా ర్థులు ఆదివారం అమీన్పూర్‌లోని అనాథ ఆశ్రమం విద్యార్థులకు అన్నదాన కార్యక మం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. తమ స్నేహితుని పుట్టినరోజు సందర్భంగా డబ్బును వృధా చేయకుండా అనాథాశ్రమం విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. ప్రతీ ఒక్కరు తన పుట్టినరోజున స్నేహితులకు విందు ఇవ్వడం కన్నా ఇలాంటి సామా జిక సేవ చేస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

ప్రజా పాలన విజయోత్సవ కళాయాత్ర



నవతెలంగాణ-చౌటకూర్

జిల్లా కలెక్టర్, సమాచార పౌరసంబంధాల శాఖ అధికారి (డీపీఆర్‌ఓ) ఆదేశాలతో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందం మండలం కేంద్రంతోపాటు కోర్పోల్, సుల్తాన్‌పూర్ గ్రామాల్లో ఆదివారం ప్రజాపాలన విజయోత్సవాల కళాయాత్రపైన, ఆరు గ్యారెంటీల పైన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపైన కళా ప్రదర్శనలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రైతు భరోసా, రైతు ఋణ మాఫీ, 200 యూనిట్ల కరెంటు ఫ్రీ, ఇందిరమ్మ ఇండ్లు, రూ.500కే గ్యాస్ పంపిణీ, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ, హైదరాబాద్-4.0 ఫ్యూచర్ సిటీ, మహిళలకు వడ్డీలేని రుణాలు లాంటి పలు అంశాలపై కళా ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో కళాకారులు శేఖర్‌గౌడ్, నేనవత్ మదన్ సింగ్, రవీందర్, రాజు, ఆగమయ్య, సాయిలు, శశిప్రియ, స్వప్న పాల్గొన్నారు.

కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

వయనాడ్, నాందేడ్ పార్లమెంట్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందడం పట్ల నారాయణఖేడ్ మున్సిపల్‌లో జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ స్వగృహం వద్ద పార్టీ మండలాధ్యక్షులు తాహిర్ అలీఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తాహిర్ అలీ మాట్లాడుతూ.. నాందేడ్ పార్లమెంట్ ఇంచార్జిగా జహీరాబాద్ ఎంపీ సురేష్ షేట్కార్ ఆధ్వర్యంలో.. పార్లమెంట్ అభ్యర్థి బలవంత్ రవీందర్ చవాన్ గెలిచారన్నారు. అలాగే వయనాడ్‌లో ప్రియాంక గాంధీ భారీ మెజారిటీతో గెలుపొందిందన్నారు. రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుందన్నారు. జార్ఖండ్‌లో కాంగ్రెస్ జెఎంఎం కలిసి జెండా ఎగురవేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాగలిగిద్ద మండలాధ్యక్షులు మాణిక్‌రావు పటేల్, మాజీ జడ్పీటీసీ చందర్ నాయక్, నారాయరెడ్డి, జ్ఞాన్ రెడ్డి, బక్షిరాం నాయక్, వైజనాథ్ పటేల్, హావప్ప, రాజు కేశ్వర్ తదితరులు పాల్గొన్నారు..

బైండ్ల కులస్తులకు విద్యా, ఉద్యోగ రాజకీయ రంగాల్లో అవకాశాలు కల్పించాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



బైండ్ల కులస్తులకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో అవకాశాలు కల్పించాలని బైండ్ల కుల సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాదగిరి ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం బైండ్ల కులస్తుల ఆత్మీయ సమ్మేళనాన్ని సంగారెడ్డిలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ తాతలు, ముత్తాతలు, పూర్వికులు అందరూ కులవృత్తినే నమ్ముకొని ఉండడంతో.. తమ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టు ఉన్నదన్నారు. విద్యా, ఉద్యోగ, రాజకీయం, ఆర్థికంగా, సామాజికంగా ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. బైండ్ల కులస్తులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ము ఖ్య సలహాదారులు కుమార్, నరసింహులు, రాష్ట్ర కోశాధికారి రామకృష్ణ, రంగా రెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ హైదరాబాద్, వికారాబాద్‌జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మాలల మహా సింహ గర్జనను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-జోగిపేట

డిసెంబర్ 1న హైదరాబాదులోని జింఖానా పెరేడ్ గ్రౌండ్లో నిర్వహించ తలపెట్టిన రాష్ట్రస్థాయి మాలల మహా సింహగర్జన కార్యక మాన్ని జయప్రదం చేయాలని మాల మహానాడు సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అందోల్ మల్లేశం పిలుపునిచ్చారు. మండల పరిధిలోని డాకూర్ గ్రామంలో సింహ గర్జనకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ మాల కుటుంబం నుంచి హాజరై బలాన్ని ప్రదర్శించి మాల మహా సింహ గర్జన ను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం గ్రామ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జంగిలి అరుణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా చింతాకి అర్జున్, ఉపాధ్యక్షులుగా గోనెంగారి నవీన్ కుమార్, కోశాధికారిగా అందోల్ మల్లేశం(రాజు), సలహాదారులుగా గొనెంగారి రమేష్, బోడ్క ప్రవీణ్ కుమార్, గోవు మల్లేశం, ధన్‌రాజ్, టి కరుణాకర్, శ్రీకాంత్, శంకర్, రమేష్, బి.ప్రవీణ్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు కరుణాకర్, నాయకులు దుర్గయ్య, రాజు, నర్సింలు, అక్సంపల్లి సంజీవులు పాల్గొన్నారు.

కల్ బేమల్ వీరభద్రేశ్వర జాతరకు వేళాయే ..

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని కల్‌బేమల్ గ్రామంలో వీరభద్రేశ్వర జాతర నేటి(సోమవారం) నుంచి మూడ్రోజులపాటు ఘనంగా జరగనున్నట్టు వీరభద్రేశ్వర ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ పూజ కార్యక్రమాల్లో నైవేద్యం, భజన కీర్తనలు, అగ్ని గుండం, అన్నప్రసాదం పల్లకి సేవ ఉంటాయన్నారు జాతంకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరుకా వాలని విజ్ఞప్తి చేశారు.

సర్వే డేటా ఎంట్రీ కీలకమైనది

- డోర్‌లాక్, వలస వెళ్ళిన వారి వివరాలు ఫోన్‌కాల్ ద్వారా సేకరించాలి
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్

నవతెలంగాణ-సంగారెడ్డి



సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చివరి దశకు చేరుకుందని.. ప్రస్తుతం సర్వే డేటా ఎంట్రీ చాలా కీలకమైందని అందులో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వొద్దని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం ఉదయం జార్ఖండ్ రాజధాని రాంచి నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై జిల్లా కలెక్టర్‌లతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్వే డేటా ఎంట్రీలో నాణ్యత చాలా ముఖ్య మైందని, ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించిందన్నారు. సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్ లాక్, ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం వంటి కొన్ని సమస్యలు తలెత్తేయి కాబట్టి వారికి ఫోన్ కాల్ చేసి సర్వే గురించి తెలియజేయడం ద్వారా ఆ వివరాలను క్రమ బద్ధకరించుకోవాలని, వారిని అందుబాటులో ఉండమని కోరాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు మొదలైన వారి వివరాలను జాగ్రత్తగా క్రమబద్ధరీకరించుకోవాలన్నారు. కొన్ని వసతి గృహాల్లో, రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతు న్నాయని, ఈ పాఠశాలలో ఆహారం, పరిశుభ్రత పై ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, యావత్ క్యాబినెట్ ప్రత్యేక దృష్టికి సాధించిందన్నారు. కాబట్టి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలు తలెత్తకూడదనే మెస్, కాస్మోటిక్స్ చార్జీలను ప్రభుత్వం పెంచిందన్నారు. ఫుడ్ పాయిజన్, అపరిశుభ్రత వంటి అంశాలకు తావులేకుండా కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ.. సర్వే పనులు వేగవంతం చేసినట్టు తెలిపారు. వలస కుటుంబాలు డోర్ లాక్ కుటుంబాలను గ్రామాలకు పిలిపించి సర్వే జరుపుతున్నామన్నారు. వసతి గృహాల్లో, సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేలా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. మండల ప్రత్యేక అధికా రులు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు ఇతర జిల్లా ఉన్నతాధి కారులు ఆయా మండలాలలో పర్యటించినప్పుడు తరచూ సంక్షేమ వసతి గృహాలను, సంక్షేమ గురుకుల పాఠశాలలను తనిఖీ చేసేలా ఆదేశించామన్నారు. తనిఖీ సమయంలో భో జనం చేసేలా, కిషన్ షెడ్డు, వంట సామాగ్రి పరిశీలిం చేలా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. అన్ని సంక్షేమ వసతి గృహా లు సంక్షేమ గురుకుల పాఠశాలలో మెనూ ప్రకారం విద్యార్థుల కునాణ్యమైనభోజనం అందాల చర్యలు తీసుకున్నామన్నారు.



రోడ్డు ప్రమాదంలో అయ్యప్ప స్వామి మృతి బాధాకరం

నవతెలంగాణ-జహీరాబాద్

రోడ్డు ప్రమాదంలో అయ్యప్ప స్వామి మృతి చెందడం బాధాకరమని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. కంకొల్ జాతీయ రహదారి వాక్సన్ బిజినెస్ స్కూల్ దగ్గర శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో బీజేపీ సీనియర్ నాయకులు ఇందూర్ విజయేందర్‌రెడ్డి సోదరుడు ఇందూర్ శ్రీనివాస్‌రెడ్డి(స్వామి) మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మాణిక్ రావు, డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్‌లు స్థానిక కమ్యూనిటీ వైద్యశాలలో మృతదేహాన్ని పరిశీలించారు. మృతుని కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ గుండప్ప, పార్టీ జహీరాబాద్ మండలాధ్యక్షులు తట్టు నారాయణ, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో ట్రైయినీ కలెక్టర్ల పర్యటన





నవతెలంగాణ-కొండాపూర్, సదాశివపేట

కొండాపూర్, సదాశివపేట మండలాల పరిధిలోని పలు గ్రామాల్లో ట్రెయినీ కలెక్టర్లు ఆదివారం పర్యటించారు. సదాశివపేట మండల పరిధిలోని వెల్టూర్ గ్రామంలో రాజకీయాలకు అతీతంగా పెద్దఎత్తున మంగళహారతులతో ట్రెయినీ కలెక్టర్లు రేవంత్ చంద్ర, పూజ కుమారి,రియా యాదవ్, స్వప్నిక, ఆదర్శ్ కాంతలకు స్వాగతం పలికారు. కొండాపూర్ మండల పరిధిలోని మల్లెపల్లి గ్రామంలో గల పంచాయతీ ఆవరణంలో మహిళా సంఘాలతో సమావేశం నిర్వహించారు. మహిళా సంఘాల వారితో మాట్లాడుతూ.. మీరు లోన్ ఏ విధంగా తీసుకుంటారు? తిరిగి ఎలా కడతారని.. ఒక గ్రూప్ కి ఎంతవరకు లోన్ ఇస్తారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్సీ బాలికల హాస్టల్ విద్యార్థులతో మాట్లాడుతూ.. భవిష్యత్తులో ఏం అవ్వాలని అనుకుంటున్నారని అడిగి పిల్లల స్థితిగతులు తెలుసుకు న్నారు. ఈ కార్యక్రమాల్లో కొండాపూర్‌లో పంచాయతీ సెక్రెటరీ కటకం శ్రీనివాస్, హాస్టల్ వార్డెన్, జిపి సిబ్బంది కృష్ణ, భాస్కర్, పాండు, ప్రవీణ్ పాల్గొన్నారు.

మహాపడి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-జహీరాబాద్



పస్తపూర్ గ్రామంలోని అయ్యప్పస్వామి ఆలయంలో రామకృష్ణరెడ్డి స్వామి అధ్వర్యంలో రవీందర్‌రెడ్డి స్వామి ఆదివారం చేపట్టిన 18వ మహాపడిలో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఎంతో భకి శ్రద్ధలతో అయ్యప్ప స్వాములు పూజలు నిర్వహించి ఇక్కడి నుండి శబరి వరకు వెళ్తారన్నారు. జహీరాబాద్ అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తుల సౌకర్యార్థం, ఆలయ కమిటీ వారి విజ్ఞప్తి మేరకు రూ. 15 లక్షల నిధులను మంజూరు చేసిన మాజీ మంత్రి హరీశ్‌రావుకి, ఎమ్మెల్యే మాణిక్‌రావుకి ఆలయ కమిటీ కృతజ్ఞతలు తెలిపింది. అనతరం ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నామ రవికిరణ్, పార్టీ జహీరాబాద్ మండలాధ్యక్షులు తట్టు నారాయణ, పుర్షోతం రెడ్డి, రాజ రమేష్, అమిత్‌కుమార్, నాగరాజ్, నరేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు

- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-కొండాపూర్



ప్రభుత్వ భూముల్లో కొందరు రియల్ వ్యాపారులు యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలకు చేపడుతున్నారు. కొందరు పట్టా భూములు కొనుగోలు చేసి.. పక్కనే ఉన్న ప్రభుత్వ భూముల్లో పాగా వేస్తున్నా రు. మరి కొందరు నయానో భయానో ఇచ్చి అసైన్మెంట్ భూముల ను కొనుక్కొని.. యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలకు తెరలేపుతున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు కనీస చర్యలు చేపట్టకపోవడం గమనార్హం.

కొండాపూర్ మండలంలోని మందాపూర్ గ్రామ శివారులో గల సర్వే నెంబర్ 101,104, 105,125, 126, 127, 128,129 భూముల్లో కొందరు రియల్ వ్యాపా రులు నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలను చేపడుతున్నారు. అసైన్మెంట్ భూములు అమ్మడం గానీ కొనడం గానీ చట్టరీత్యా నేరం. అయినప్పటికీ మన్సాన్పల్లి రెవెన్యూ గ్రామ శివారులో గల సర్వే నెంబర్ 189, 190గల అసైన్మెంట్ భూమిని కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు యథేచ్ఛగా ఆక్రమించుకొని వెంచర్లోకి వెళ్లేందుకు రోడ్లు సైతం వేసుకున్నారు. ఇదేకాకుండా ఫామ్‌హౌస్‌లు ఏర్పాటు చేసుకుంటున్నారు. పక్కనే పట్టా భూములను కొనుక్కొని వాటి పక్కన ప్రభుత్వ అసైన్మెంట్ భూములను ఆక్రమించు కొని రోడ్లు వేసుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారం కొనసాగి స్తున్నారు. సుమారు 90 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న రిధిర జీన్ వెంచంలో హైటెక్ సిటీలో మాదిరి బహుళ అంతస్తులు అపార్టెంట్‌లు నిర్మిస్తున్నారు. అయితే ఈ వెంచర్‌పై పలు ఫిర్యాదులు అందడంతోపాటు.. పత్రికలో వచ్చిన కథనాలకు స్పందించిన అధికారులు ఒకటి, రెండు నోటీసులిచ్చి కంటి తుడుపు చర్యలు చేపట్టారని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ భూముల్లో పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా.. సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కుమ్మక్కై ప్రభుత్వ భూములను గాలికొదిలేస్తున్నారనిమండిపడుతున్నారు. 'కుంచెడు గింజల కూలికి పోతే.. తూమెడు గింజలు దూడమేసినట్లు' అవినీతికి పాల్పడే వారిపై చర్యలు తీసుకో కనే అనేకమంది పుటు కొస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి.. అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



ప్రాణాలు పోతేగాని పట్టించుకోరా?

- నేలకొరిగిన విద్యుత్ వైర్లు
- పలుమార్లు విన్నవించిన పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-ఝరాసంగం



విద్యుత్ వైర్లు తగిలి ప్రాణాలు పోతేగాని అధికారులు పట్టించుకోరా..? అని రైతులు వాపోతున్నారు. మండల పరిధిలోని కక్కర్వాడ- సిద్దాపూర్ గ్రామాల శివారు మధ్య వ్యవసాయ పంట పొలాల్లో 11కేవీ విద్యుత్ లైన్ చేతికి అందే స్థాయిలో కిందకు వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నది. దాంతో సమీప రైతులు ఏ సమ యంలో ఏం జరుగుతుందోనని బిక్కుబిక్కు మంటూ పొలాల వద్దకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొన్నది. పంట పొలాల మధ్య వేలాడుతున్న విద్యుత్ వైర్లకు మధ్యలో కర్రలు సపోర్టుగా పెట్టి పంటలను సాగు చేస్తున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెట్టిన సపోర్టులు సైతం గాలిదుమారానికి పడిపోతున్నాయని వాపోతున్నారు. ఈ



ప్రమాదకరంగా మారిన విద్యుత్ వైర్ల వల్ల.. పొలాల్లో కలుపుతీత పనులకు కూడా కూలీలు రావడం లేదని.. దాంతో దిగుబడి తగ్గి నష్టాల పాలవుతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై పలుమార్లు విద్యుత్ శాఖ అధికా రులకు విన్నవించినా.. కనీసం పట్టిం చుకోవడం లేదని రైతులు సుభాష్ రెడ్డి, రవి, సంగమేశ్వర్, రాజు, సూరన్న ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి నేలకు ఒరిగిన వైర్లను సరిచేయాలని కోరుతున్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రేపు నిరసనలు

- జయప్రదం చేయాలి : సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు

నవతెలంగాణ-సంగారెడ్డి



కేంద్ర బీజేపీ ప్రభుత్వ రైతు, కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రేపు(మంగళవారం) జిల్లా కేంద్రంలో చేపట్టనున్న నిరసనలను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు పిలుపునిచ్చారు. స్థానిక కేవల్ కిషన్ భవన్‌లో ఆదివారం కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాలతో దేశ ప్రజలు, రైతులు, కార్మికులు అనేక కష్టాలు పడుతున్నారన్నారు. అన్ని పంటలకు మద్దతు ధరతో పాటు వ్యవసాయ ఖర్చులకు 50 శాతం అదనంగా కలిసి అందజేయాలని.. రుణమాఫీ చట్టం చేయాలని అనేక ఏండ్లుగా రైతులు పోరాడుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్స్ వల్ల కనీస వేతనం, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, 8 గంటల పని దినం హక్కులు వంటివి రద్దు అవుతున్నా యన్నారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని, రైతాంగానికి గిట్టుబాటు ధర ఇవ్వాలని, ప్రజా సంక్షేమం కోసం ఆలోచించాలన్నారు. రైతు, కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 26న జిల్లా కేంద్రంలో జరిగే నిరసనలో కార్మికులు, ప్రజలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రామచందర్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాజయ్య సిఐటియు నాయకులు బి.నాగేశ్వరరావు, మైపాల్,బాబురావు,శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన రాజగోపాల్

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



బొల్లారంలో నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన రవిందంర్ రెడ్డిని బీజేఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బంగరిగళ్ల రాజగోపాల్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ.. శాంతి భద్రతలు పరిరక్షణకు సంబంధించిన అన్ని విషయాల్లో తమ వంతు సహకారం అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్, రాకేష్, సతీష్, రాం గోపాల్, రాజు, రవిందంర్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.




ప్రియాంక గాంధీ విజయం పట్ల హర్షం

నవతెలంగాణ-కొండాపూర్

కేరళలోని వయనాడ్ పార్లమెంట్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రియాంక గాంధీ ఘనవిజయం సాధించడం పట్ల సంగారెడ్డి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు కందుకూరి అనూష కృష్ణ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మొదటి సారి ప్రత్యక్ష రాజకీయాల్లో ఆరంగేట్రం చేసిన ప్రియాంక గాంధీ అత్యధిక మెజారిటీతో విజయం సాధించడం చూస్తుంటే.. అక్కడి ప్రజలు గాంధీ కుటుంబం పట్ల, నెహ్రూ వారసత్వం పట్ల ఎంత విధేయత చూపుతున్నారో మరో మారు నిరూపితం అయిందన్నారు. జార్ఖండ్ లోకసభ ఎన్నికల్లో ఇండియా కూటమికి అనుకున్నత సీట్లు సాధించలేకపోయినా.. అసెంబ్లీ ఎన్నికలో మంచి ఫలితాలు వచ్చాయన్నారు. ఇందులో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హ్యూహ రచన సైతం ఫలించిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ న్యాయబద్ధంగా గెలవలేదని ఆరోపించారు. రాజ్యాంగ పరిరక్షణకు గాంధీ కుటుంబంతోనే సాధ్యమని కేరళ ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు. ప్రియాంకా గాంధీకి అత్యధిక మెజార్టీ ఇచ్చి గెలిపించిన వయనాడ్ ప్రజలకు సంగారెడ్డి నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.

నవతెలంగాణ-చౌటకూర్




మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2009 - 10 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అప్పటి ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. తమకు విద్యనేర్పి ఉన్నత స్థాయికి చేర్చిన ఉపాధ్యాయులను 15ఏండ్ల తర్వాత కలవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఉపాధ్యాయులను పూలమాల శాలువాతో సత్కరించి విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు రాములు, దిగంబర్,కబీర్, జ్ఞానోబా, కృష్ణ రెడ్డి, మాధవ రెడ్డి, బీం శంకర్, రాజమౌళి, కల్పన, పద్మావతి,విద్యార్థిని,విద్యార్థులు శంకర్, గోవర్ధన్, భాస్కర్, ప్రశాంత్, దానరాజ్, జగన్,రాజు,రేణుక, సుజాత, శైలజ, పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచే గుండం జాతర

- మూడ్రోజులపాటు అంగరంగ వైభవంగా జరగనున్న ఉత్సవాలు


నవతెలంగాణ- సదాశివపేట



సదాశివపేట పట్టణంలోని మాతృశ్రీ జానకమ్మ రఘునాథ స్వామి ఆలయం గుండం జాతర నేటి(సోమవారం) నుంచి బుధవారం వరకు మూడ్రోజులపాటు అంగరంగ వైభవంగా జరగనున్నది.నేడు మాతృశ్రీ జానకమ్మ రఘునాథ స్వామి వార్ల లఘున్యాసక పూర్వక రుద్రాభిషేకం 11 గంటలకు ఆలయ కమిటీ పెద్దలు కులకర్ణి నరసింహా రావు గృహం నుంచి శ్రీ వార్ల పల్లకి సేవ ఊరేగింపు ఆల యం వరకు మొదలవుతుంది. పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసా దాలతో పాటు అన్న ప్రసాద వితరణ ఉంటుంది. 9 గంటల నుంచి తెల్లవార్లు సదాశివపేట భజన భక్త బృందం వారితో కార్యక్రమం నిర్వహించనున్నట్టు నరసింహారావు తెలిపారు. మంగళవారం రుద్రాభిషేకం, బిల్వార్చన, సాయంత్రం 5 గంటలకు శ్రీశ్రీశ్రీ బాల మారతాండా మహారాజ్ చైనాయాజి సమక్షంలో శ్రీశ్రీశ్రీ వైకుంఠ దత్తు మహారాజు బీదర్ వాస్తవ్యతో హరికథ కాలక్షేపం తెల్లవార్లు ఉంటుందన్నారు. బుధవారం స్వామి వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు, సాయంత్రం అగ్ని గుండం, గోపాల కళా హారతులు తదుపరి శ్రీవారి పల్లకి ఊరేగింపు జరుగుతాయి. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సమారాధన 25న జీర్లపల్లి వెంకన్న మహా ప్రసాద వితరణ మూడ్రోజులపాటు నిర్వహించనున్నట్టు ధార్మిక కార్యక్రమంలో చుట్టూ మండల గ్రామాల భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని దైవ కృపకు పాత్రులు కావాలని కులకర్ణి నరసింహారావు పిలుపునిచ్చారు.

రెండోరోజు ఓటర్ నమోదు..

నవతెలంగాణ-న్యాల్‌కల్



మండలంలోని 62 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల ప్రత్యేక నమోదు ప్రక్రియ రెండోరోజైన ఆదివారం కొనసాగినట్టు తహసీల్దార్ రాజిరెడ్డి తెలిపారు. రుక్మాపూర్, ముంగి, టేకూర్, న్యాల్‌కల్, రేజింతల్‌లోని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ నమోదు ప్రక్రియను ఆర్ఐ శ్యామ్‌రావుతో కలిసి పరిశీలిం చారు. పోలింగ్ కేంద్రాల్లో ఎన్ని ఓటర్ నమోదు జరిగాయో బీఎల్ఓల ద్వారా తెలుసుకున్నారు. ప్రత్యేక డ్రైవ్‌లో 81 కొత్త ఓటర్ దరఖాస్తులు వచ్చాయన్నారు.

నవతెలంగాణ
3
మెదక్
సోమవారం | 25 నవంబర్ 2024 | www.navatelangana.com

పెరిగిన చలి తీవ్రత..



నవతెలంగాణ-సంగారెడ్డి

ఒకవైపు మంచు.. మరోవైపు చలితో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మునుపెన్నడూ లేనివిధంగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రానున్న రోజుల్లో చలి మరింత పెరగనుందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. మరో వారం రోజుల పాటు వాతావరణం డ్రైగానే ఉంటుందని ప్రకటించారు. వాతావరణ పరిస్థితుల్లో మార్పుల దృష్ట్యా. ప్రస్తుత సీజన్‌లో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలంగాణ ఆరోగ్యశాఖ హెల్త్ అడ్వైజరీ జారీ చేసింది. తీవ్రమైన చలితో హైపోథెర్మియాతో పాటు ఇమ్మర్షన్, పెర్నియో వంటి వ్యాధులు వచ్చే అవకాశముంది. సరిపడా నీరు, పౌష్టికాహారం తీసుకోవాలి..గర్భిణిలు, చిన్నపిల్లలు, వృద్ధులు, శ్వాస సంబంధిత ఇబ్బందులు ఉన్నవారు ప్రస్తుత సీజన్‌లో అతి జాగ్రత్తగా ఉండాలని వైద్యారోగ్యశాఖ బులెటిన్ విడుదల చేసింది జలుబు, ఫ్లూ, ముక్కు నుంచి నీళ్లు కారటం వంటి లక్షణాలు ఉంటే వైద్యులను సంప్రదించాలని సూచించారు. విటమిన్ సీ ఉండే ఆహారాలను అధికంగా తీసుకోవాలి. చలి తీవ్రత దృష్ట్యా ఇంట్లో కర్రలు కాల్చడం వంటి చేయవద్దని హెచ్చరించింది. దీని వల్ల కార్బన్ మోనాక్సైడ్ ప్రభావంతో అనారోగ్య సమస్యలు వస్తాయి. వృద్ధులు, చిన్నారులు, గర్భిణులు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచించారు.

సర్వే డేటా ఎంట్రీ పనితీరు పరిశీలించిన ఆర్డీవో

- తూప్రాన్ ఆర్డీఓ జయచంద్ర రెడ్డి



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో డేటా సర్వే మున్సిపాలిటీలోని చేపట్టిన సర్వే డేటా ఎంట్రీ పనితీరును తూప్రాన్ ఆర్డీఓ జయచంద్ర రెడ్డి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే వివరాలను ఆన్లైన్లో తప్పులు లేకుండా పక్కాగా డేటా ఎంట్రీ నమోదు చేయాలని సూచించారు. సర్వే ఫార్మాట్లో నమోదు చేసిన వివరాల ప్రకారం అక్షర దోషాలు లేకుండా నమోదు చేయాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 16 వార్డులలోని కుటుంబ సభ్యుల వివరాలను 18 కంప్యూటర్లలో 32 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు పనిచేస్తున్నారని తెలిపారు. నిర్ణీత కాలంలో డేటా ఎంట్రీ పూర్తిచేయాలని, సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మెదక్ జిల్లాకు చేరుకున్న మాలల మహా పాదయాత్ర

- ఘనంగా స్వాగతం పలికిన తూప్రాన్ నాయకులు



నవతెలంగాణ-తూప్రాన్

రాజ్యాంగ విరుద్ధంగా ఎస్సీ,ఎస్టీ వర్గీకరణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మానుకోవాలని మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు కనిగిరి రవికుమార్, సామల అశోక్ కుమార్‌లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ నాయకత్వంలో మెదక్ జిల్లాకు చేరుకున్న మాలల మహా పాదయాత్ర ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల్ని విభజించి పాలించడం మానుకోవాలని డిమాండ్ చేశారు. అగ్ర కులాల ఆధిపత్యం కోసం, రాజ్యాధికారం నుంచి దూరం చేయాలని దుర్బుద్ధితో విభజించి, పాలించాలనుకోవడం మూర్ఖత్వమన్నారు. ఈ కార్యక్రమంలో అద్దంకి దయాకర్, భైరీ రమేష్, సిద్దంతుల కొండబాబు, బత్తుల లింగం, మన్నె బాబురావు, అశోధ భాస్కర్, ధార సత్యం, గోలి సైదులు, కనిగిరి రవి కుమార్, అంబేడ్కర్ సంగం అధ్యక్షులు పసుల నర్సింగరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, తదితరులులు పాల్గొన్నారు.

తూప్రాన్ పోలీస్ స్టేషన్‌లో తనిఖీ

- డీఎస్పీ వెంకట్ రెడ్డి



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ పోలీస్ స్టేషన్‌ను డీఎస్పీ వెంకట్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు చేసే కేసుల వివరాలను, ప్రతిరోజు చేపట్టే పోలీసుల విధుల నిర్వహణ కార్యక్రమాల రికార్డులను పరిశీలించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రతి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేయనున్నట్లు తెలిపారు. నిత్యం పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలకు పోలీసులు అందిస్తున్న సేవలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని దొంగతనాలు, డ్రగ్స్, గజాయి, హత్యలు,పేకాట, మట్టి దందాలు, మూఢనమ్మకాలు, మానవుల అక్రమ రవాణా,రోడ్డు ప్రమాదాలు వంటి కేసుల వివరాల రికార్డులను పరిశీలించారు. తూప్రాన్ పోలీస్ స్టేషన్‌లో ఇతర విషయాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించి, ఎస్ఐ శివానందం పనితీరును అభినందించి, సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిఐ రంగకృష్ణ,ఎస్సై శివానందం, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.


పీఆర్‌టీయూటీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులుగా దుర్గయ్య



నవతెలంగాణ-టేక్మాల్

పీఆర్‌టీయూటీఎస్ మెదక్ జిల్లా గౌరవ అధ్యక్షునిగా టేక్మాల్ మండలం ఎంపీపీ, ఎస్ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్‌గా విధులు నిర్వహిస్తున్నా ఆకులపల్లి దుర్గయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయన 1985లో స్పెషల్ టీచర్‌గా విధి నిర్వహణలో చేరారు. పీఆర్‌టీయూటీఎస్ టేక్మాల్ మండల శాఖకు మూడుసార్లు అధ్యక్షునిగా ఎన్నికై ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కోసం ఆయన అహర్నిశలు కృషి చేశారు. అయన పీఆర్‌టీయూటీఎస్ సంఘంలోనే పనిచేస్తున్నారు. ఈ శాఖలోనే జిల్లా అధ్యక్షునిగా ప్రధాన కార్యదర్శిగా ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించారు. ప్రస్తుతం జిల్లా గౌరవాధ్యక్షునిగా ఎన్నుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. దుర్గయ్యకి మెదక్ జిల్లా శాఖ పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

హైదరాబాద్లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఓ వ్యక్తి శనివారం అర్ధరాత్రి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం పెద్ద శంకరంపేటకు చెందిన రంగరి విశ్వనాథ్ (48) దాదాపు గత 10 రోజుల క్రితం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కమలాపూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే పేటలోని ప్రైవేట్ ఆసుపత్రికి ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. దాదాపు 10 రోజులుగా చికిత్స పొందుతూ శనివారం అర్ధరాత్రి మృతి చెందాడు. అందరితో కలుపుగోలుగా ఉండే విశ్వనాథం. సామాజిక కార్యక్రమాల్లో సైతం ముందస్తుగా ఉండడంతో ఆయన అకస్మాత్తుగా మృతి చెందడంతో పలువురు సంతాపం వ్యక్తం చేశారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పేట పోలీసులు తెలిపారు.

చేపపిల్లల పంపిణీలో పాల్గొనాలని మంత్రికి ఆహ్వానం


- మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ గడప దేవేందర్



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద చెరువులో చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి కొండా సురేఖకు జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25న ఉదయం 9 గంటలకు జరిగే కార్యక్రమానికి మంత్రి కొండా సురేఖ, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి లను మత్స్యశాఖ డైరెక్టర్ గడప దేవేందర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మత్స్యశాఖ చైర్మన్ మెట్టు సాయికుమార్ ,మున్సిపల్ చైర్మన్ మామిండ్ల జ్యోతి కృష్ణ, మున్సిపల్ పాలకవర్గ సభ్యులు,గంగపుత్ర సంఘం సభ్యులు,ప్రజలు,పట్టణ వాసులు భారీ సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

స్వంత ఖర్చులతో బోరు వేయించిన కాంగ్రెస్ నాయకుడు



నవతెలంగాణ - నార్సింగి

మండల పరిధిలోని శంకాపూర్ తాండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నీటి సమస్య ఉందని తెలుసుకున్న కాంగ్రెస్ మండల నాయకుడు మహేందర్ సింగ్ తన స్వంత ఖర్చులతో పాఠశాల ఆవరణలో బోరు వేయించారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ పాఠశాలలో నీటి సమస్య ఉన్న విషయం తెలిసిందని, విద్యార్థుల నీటి కష్టాలు తీర్చడానికి బోరు వేయించానని తెలిపారు. భారత దేశ భవిష్యత్తు నేటి విద్యార్థుల చేతుల్లోనే ఉందని, వారికి అన్ని వసతులు ఏర్పాటు చేయాల్సిన బాధ్యత అందరిదని అన్నారు. అందులో భాగంగానే తనకు తోచిన విధంగా విద్యార్థులకు సహకారం అందించానని అన్నారు. మహేందర్ సింగ్ బోరు వేయించడం పట్ల విద్యార్థుల తల్లి దండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో చెప్పుల వ్యాపారి మృతి



(ఫైల్)

నవతెలంగాణ-తూప్రాన్

ఆటోలో నుంచి ప్రమాదవశాత్తు జారిపడిన ఓ వ్యక్తి పై నుంచి మరో ఆటో వెళ్లగా.. తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మాసాయిపేట మండల కేంద్రానికి చెందిన మోచి గంగాధర్ (52) వెల్దుర్తి మండలంలో కేంద్రంలో శనివారం జరిగిన వారాంతపు సంతలో చెప్పులు అమ్ముకొని, తిరిగి ఇంటికి ఆటోలో బయల్దేరాడు. ప్రమాదవశాత్తు ఆటో నుంచి జారి కింద పడిపోగా.. అదే సమయంలో వెనుక వైపు నుంచి వస్తున్న మరొక ఆటో ఆయనపైనుంచి వెళ్లడంతో తీవ్ర గాయాలయ్యాయి. దాంతో గంగాధర్‌ను ఆసుపత్రిలో చేర్పించగా.. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు.

చలికాలం.. జర పైలం

- వృద్ధులు, చిన్న పిల్లల విషయంలో అప్రమత్తత అవసరం
- తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్న వైద్యులు
- డాక్టర్ తిరుమలేష్ చిన్న పిల్లల వైద్య నిపుణులు

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

చలికాలం ప్రారంభమైంది. రాత్రి వేళ పొగ మంచుతో కూడిన గాలులు వీస్తున్నాయి. ఫిబ్రవరి నెల వరకు చలి తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉంటుంది.చలికాలంలో ముఖ్యంగా వృద్దులు, ఐదేళ్లలోపు చిన్నారులు అనారోగ్యం బారిన పడే అవకాశం ఉంది. వారిలో రోగ నిరోదక శక్తి తక్కువగా ఉంటుంది. చలికాలంలో జలులు, దగ్గు, జ్వరం, శ్వాస సంబంధిత సమస్యల వస్తాయి. ఇప్పటికే పలు రకాల వ్యాధులతో ఆస్పత్రుల్లో చేరుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. చలికాలంలో వచ్చే వ్యాధులు తీసుకోవాల్సిన జాగ్రతలపై వైద్యులు పలు సూచనలు చేస్తున్నారు.

చలికాలంలో వచ్చే వ్యాధులు

చలి కారణంగా జ్వరం వంటిపై దద్దుర్లు రావచ్చు. దగ్గు, ముక్కు కారడం,శ్వాస సంబంధిత సమస్యలు, గొంతు నొప్పి, తుమ్ములు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇలాంటి లక్షణాలు ఉన్న చిన్నారుల ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్ ఏర్పడి నిమోనియా బారిన పడే అవకాశం ఉంది. వైరస్, బ్యాక్టీరియా, ఫంగస్, ప్లోటోజోవోల వల్ల శ్వాస సంబంధిత సమస్యలు ఏర్పడతాయని వైద్యులు పేర్కొంటున్నారు. గాలితో పాటు సూక్ష్మ జీవులు శరీరంలో ప్రవేశించి తెల్ల రక్త కణాలను నిర్వీర్యం చేయడంతో రోగ నిరోధక శక్తి తగ్గుతుంది. పిల్లలు, వృద్ధులు, శ్వాస కోశ సంబంధిత వ్యాధికి గురై ఇబ్బందులు పడే అవకాశం ఉంటుంది.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇలా

చిన్న పిల్లలు వెచ్చగా ఉండటానికి స్వెటర్లు వేసి చెవులకు వెచ్చదనం కోసం టోపి పెట్టాలి. వీలైతే కాళ్లకు చేతులకు సాక్సులు, గ్లౌజు వేయాలి.

వైద్యులను సంప్రదించాలి



చలి కాలంలో చిన్న పిల్లల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి. సాధారణంగా చిన్నపిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. చలి వల్ల జ్వరం, దగ్గు, జలుబు,శ్వాస సంబంధిత సమస్యల బారిన పడే ప్రమాదం ఉంటుం ది. చిన్న పిల్లలు అస్వస్తతకు గురైన వెంటనే చిన్న పిల్లల వైద్య నిపుణులను సంప్ర దించి వైద్యసేవలు పొందాలి. తల్లి పొత్తిళ్లలో పడుకోబెడితే వెచ్చదనం వస్తుంది. ఉదయం ఎండలో కొద్ది సేపు ఉంచితే బాగుంటుంది. చిన్నారులతో ఉదయం ప్రయాణాలు చేయవద్దు. పిల్లలకు అవసరమైన అన్ని రకాల టీకాలు ఇప్పించాలి. రాత్రి వేళల్లో చల్లగాలి రాకుండా ఇంట్లో కిటికీలు తలుపులు మూసి వేసి వెచ్చదనం కోసం వేడినిచ్చే హైవోల్టేజీ బల్బులను వేయాలి. ఏసీలు, కూలర్లు, ఫ్యాన్లు వాడకూడదు. కాచి చల్లార్చిన నీటిని తాగించాలి. వేడి వేడి ఆహార పదార్థాలను తినిపించాలి. కూల్డ్రింక్స్, ఇతర తినుబండారాలకు దూరంగా ఉంచాలి.

డాక్టర్ తిరుమలేష్ చిన్న పిల్లల వైద్య నిపుణులు

సీపీఐ(ఎం) మహాసభలు అంటేనే ప్రజా సమస్యల ఎజెండా..

- జనవరి 25, 26, 27, 28 తేదీల్లో
- సంగారెడ్డి జిల్లాలో జరిగే 4, మహాసభను జయప్రదం చేయాలి
- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఏ.మల్లేశం



నవతెలంగాణ -వెల్దుర్తి

సీపీఐ(ఎం) మహాసభలు జరుగుతున్నాయి అంటే ఆ సభలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం జరిగే ఉద్యమాల కార్యచరణ ఎజెండా అనేది ప్రజలు గమనంలోనికి తీసుకోవాలని జిల్లా సీఐటీయూ ఉపాధ్యక్షుడు ఏ. మల్లేశం స్పష్టం చేశారు. ఆదివారం మండల కేంద్రంలో సీఐటీయూ మండల కార్యదర్శి గౌరీతో కలిసి గ్రామపంచాయతీ, హమాలీ, తాపీ మేస్త్రి, కార్మికులతో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జనవరి 25, 26, 27, 28, తేదీల్లో సంగారెడ్డిలో జరుగుతున్న సీపీఐ(ఎం) 4, మహాసభల విజయవంతం కోసం గ్రామపంచాయతీ, హమాలీ, తాపీ మేస్త్రి, లకు ఆయన దిశా నిర్దేశం చేశారు. సంగారెడ్డిలో జరిగే మహాసభలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయవంతం కోసం విశేష కృషి చేయలన్నారు. సంగారెడ్డి లో జరిగే మహాసభలో ప్రజా సమస్యల పరస్పరం కోసం ఉద్యమ కార్యచరణ, రాజకీయ విశ్లేషకులు పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు నిరుద్యోగం, ఉపాధి, తదితర అంశాలపై ప్రసంగంలో ప్రభుత్వాల నిరంకుశ పాలనలను ప్రజలకు వివరిస్తారని తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పర్మినెంట్ చేయాలని రూ. 26 వేల వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హమాలి కార్మికులకు ఇన్సూరెన్స్ పెంచాలని అన్నారు. తాపీ మేస్త్రీలకు ప్రమాద బీమా ఈఎస్ఐ సౌకర్య కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జీపీ కార్మికులు హమాలీ, కార్మికులు, తాపీ మేస్త్రీలు వ్యాకాస జిల్లా కార్యదర్శి నరేందర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటర్ల ముసాయిదా జాబితా ప్రచురణ

- తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి





నవతెలంగాణ-తూప్రాన్

ఎమ్మెల్సీ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఓటర్ల జాబితా ముసాయిదాను కరీంనగర్, మెదక్, నిజామాబాద్, అదిలాబాద్ నియోజక వర్గ ఈఆర్వో గా ఓటర్ రిజిస్ట్రేషన్ బాధ్యతలు చూస్తున్న కరీంనగర్ డీఆర్ఓ ముసాయిదా ఎమ్మెల్సీ ఓటర్ జాబితాను ప్రకటించారు. అందుకు సంబంధించిన జాబితాను తూప్రాన్ ఆర్డిఓ ఆఫీస్ డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్ నోటీసు బోర్డుపైన ఉంచారు. తహసీల్దార్ కార్యాలయాల వద్ద కార్యాలయ పనివేళల్లో వెళ్లి తమ వివరాలను చూసుకోవచ్చునని, ఆన్లైన్ లో కూడా జాబితాను పొందు పరిచారు. ఇట్టి జాబితాలో ఏదైనా అభ్యంతరాలు, తప్పులు లేదా పేర్లను తీసివేయడానికి ,పేర్లను చేర్చడానికి నవంబర్ 23 నుంచి డిసెంబర్ 09 లోపు నిర్ణీత అధికారి వద్ద దరఖాస్తులు దాఖలు చేయవచ్చును. ఇప్పటి వరకు ఓటర్ నమోదుకు దరఖాస్తు చేసుకోని వారు, కొత్తగా ఎమ్మెల్సీ ఓటర్ కొరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుం ది. అనగా మరోసారి ఈ రోజు నుంచి అనగా నవంబర్ 23 నుంచి డిసెంబర్ 9 వరకు ఓటర్ జాబితా లో నమోదుకు అవకాశం ఉంటుంది. కావున ఇట్టి అవకాశాన్ని పట్టభద్రు లు,ఉపాధ్యాయులు వినియోగించుకోవాలని ఆర్డీవో జయచంద్రారెడ్డి తెలిపారు. అలాగే ఇప్పటి వరకు తూప్రాన్ డివిజన్‌లో పట్టభద్రులు 3012 దరఖాస్తు చేసుకోగా,2493 దరఖాస్తులు స్వీకరించగా, 519 దరఖాస్తులను తిరస్కరించమన్నారు. ఉపాధ్యాయులు 306 దరఖాస్తు చేసుకోగా, 208 దరఖాస్తులు స్వీకరించగా, 98 దరఖాస్తులను తిరస్కరించామని తూప్రాన్ ఆర్డీవో ఎం.జయచంద్రా రెడ్డి తెలిపారు

డాటా ఎంట్రీ కీలకమైంది

- డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క

నవతెలంగాణ-మెదక్

సమగ్ర కుటుంబ సర్వే ద్వారా సేకరిస్తున్న డాటా ఎంతో కీలకమైందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపా రు. చత్తీస్గడ్ నుంచి ఆయన జిల్లాల కలెక్టర్లతో జార్ఖండ్ రాష్ట్రం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉప ముఖ్యమంత్రి డేటా ఎంట్రీలో నాణ్యత చాలా ముఖ్యమైందని ప్రభుత్వం ఈ అంశంపై దృష్టికి సారించిందని తెలిపారు. సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో ఇంటి వద్ద కొన్ని సమస్యలు తలెత్తుతున్నాయని వారికి ఫోన్ కాల్ ద్వారా సమాచారం సేకరించి సర్వెంట్ పూర్తి చేయాలన్నారు. ఆ వివరాలను క్రమబద్ధీకరించుకోని వారిని అందుబాటులో ఉండమని కోరాలన్నారు. గ్రామీణ ప్రాంతా ల నుంచి వలస వెళ్లిన వారి వివరాలను జాగ్రత్తగా క్రమ బద్ధీకరించుకోవాలని తెలిపారు. గృహాల్లో రెసిడెన్షియల్ పాఠశా లలో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదు అవుతున్నాయని ఆ పాఠశాలలో ఆహారం పరిశుభ్రతపై ప్రధానంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్ ప్రత్యే కమైన దృష్టికి సాధించిం ది అన్నారు. అధికా రులు తగు చర్యలు తీసు కోవాలని ఆదేశిం చారు. ఫుడ్ పాయిజన్ అపరి శుభ్రత వంటి అంశాలకు తావులేకుండా కార్యా చరణ ప్రణాళిక రూపొందించడానికి సంబం ధిత అధికారులతో ప్రత్యేకమైన సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో కలెక్టర్, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

డివిజన్ పరిధిలో 2.5 లక్షల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు

- తూకం పూర్తయిన 24 గంటల్లోపే ట్యాబ్ ఎంట్రీ చేయాలి
- కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి
- తూప్రాన్ ఆర్టీవో జయ చంద్రారెడ్డి



నవతెలంగాణ-మనోహరాబాద్

తూప్రాన్ డివిజన్ పరిధిలో ఇప్పటివరకు రెండు పాయింట్ ఐదు లక్షల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మనోహరాబాద్ మండలంలోనీ దండుపల్లి గ్రామం, పీఏసీఎస్ ఆధ్వర్యంలో నడుస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు, తూప్రాన్ డివిజన్ పరిధిలో పకట్బంది చర్యలు చేపట్టి, ఇప్పటి వరకు డివిజన్ పరిధిలో సుమారు 2.5 లక్షల క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు చేసినట్లు, 770 లారీల ప్రభుత్వ కొనుగులు ధాన్యం రైస్ మిల్లులు అన్లోడ్ చేసుకొన్నారని ఆర్డీవో తెలిపారు. ధాన్యం తూకం పూర్తి అయిన 3 రోజుల్లోనే రైతుల బ్యాంక్ ఖాతాలలో ప్రభుత్వం డబ్బులు జమచేస్తున్నట్లుగా తెలిపినారు. అలాగే ప్రభుత్వం ప్రకటించిన సన్న ధాన్యం బోనస్ డబ్బులు కూడా క్వింటాలుకు రూ.500 కూడా జమ అవుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రం ఇంచార్జ్ రమేష్‌కు వరి ధాన్యం తూకం అయిన 24 గంటల లోపు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను నడపాలని, సన్న ధాన్యం కొనుగోలు కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలనీ ఆర్డిఓ ఆదేశించారు. పీఏసీఎస్ చైర్మెన్, సొసైటీ చైర్మెన్ బాల కృష్ణా రెడ్డి రైతులు తమ స్వంత అవసరాలు కోసం ధాన్యమును రోడ్లపై ఆరబోస్తున్నరని, సెంటర్ లలో కొనుగోలు లో మండలం ఎలాంటి సమస్య లేదని ఆర్డీవో కు తెలిపారు.

మాలల మహా గర్జన విజయవంతం చేయాలి



- పిల్లి సుధాకర్

నవతెలంగాణ-నిజాంపేట

మాలల మహాపాదయాత్రలో భాగంగా ఆదివారం ఉదయం తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు పిల్లి సుధాకర్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల కేంద్రానికి చెందిన మహిళలు ఘనంగా మంగళహారతులతో స్వాగతం పలికారు. హైదరాబాదులోనీ పెరేడ్ గ్రౌండ్లో జరిగే మాలల సింహగర్జనకు తెలంగాణ రాష్ట్రంలోని మాలలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షుడు పిల్లి సుధాకర్ అన్నారు. ఆయన ఈ సందర్భంగా నిజాంపేట మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాలలకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయని దుయ్యబట్టారు. ఎస్సీ వర్గీకరణను ఎట్టి పరిస్థితిలో ఒప్పుకోమని స్పష్టం చేశారు. మాలలు మనువాదులు అని మందకృష్ణ సరికాదన్నారు. మాలలు అంటే అంబేద్కర్ వాదులను గుర్తుపెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర పోలీస్ బ్యూరో చైర్మెన్ రేఖం శ్రీరాములు, మెదక్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు కల్లూరి సంజీవ, జిల్లా కార్యదర్శి దుబాసి సంజీవ్, నిజాంపేట మండల మాల మహానాడు అధ్యక్షులు బండారి చంద్రయ్య ,గౌరవ అధ్యక్షులు భత్తుల రాజయ్య బేకరీ చంద్రం, జగన్, నిజాంపేట గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు టంకరి లక్ష్మణ్,పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక మానసిక ఉల్లాసం..



నవతెలంగాణ-వెల్దుర్తి

విద్యార్థులు నిరంతరం క్రీడల్లో పాల్గొనడం ద్వారా వారిలో శరీరక వికాసంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని తద్వారా జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోగలుగుతారని జిల్లా విద్యాధికారి రాధాకృష్ణన్ అన్నారు. మాసాయిపేట మండల కేంద్రంలోని హైస్కూల్ ప్రాంగణంలో గత రెండు రోజుల నుంచి నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల బాలుర సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలు ఆదివారం ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన సందర్భంగా ఆయన ప్రసంగిం చారు. నరసాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి మాట్లాడారు. మాసాయిపేటలో సాఫ్ట్ బాల్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని ముసు ముందు కూడా ఇలాంటి క్రీడలను మాసాపేట వేదిక కావాలని, దానికి కావాల్సిన సౌకర్యాలను కల్పించడానికి ధనవంతు కృషి చేస్తానని తెలిపారు. గత రెండు రోజులుగా జరుగు తున్న ఈ పోటీల్లో నిజామాబాద్ జిల్లా జట్టు ప్రథమ, మెదక్ జిల్లా జట్టు ద్వితీయ, మంచిర్యాల జిల్లా జట్టు తృతీయ, స్థానంలో నిలిచి బంగారు, వెండి, కాంస్య, పతకాలను గెలుచుకోవడం సంతోషదాయకమన్నారు. సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సంయుక్త కార్యదర్శి శోభన్ బాబు, తెలంగాణ సాఫ్ట్ బాల్ అసోసి యేషన్ ఉపాధ్యక్షులు అభిషేక్ గౌడు, ప్రధాన కార్యదర్శి శోభన్ బాబు, కోశాధికారి రేణుక, జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి రమేష్, స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మపురి, ఆర్గనైజింగ్ కమిటీ అధ్యక్షులు రంగారెడ్డి, కార్యదర్శి శ్రీహరి రంజన్ శర్మ, మెదక్ జిల్లా సాఫ్ట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్ శర్మ, వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు కోచులు పాల్గొన్నారు.

యోగాతో శారీరక, మానసిక సమస్యలకు పరిష్కారం


- సహజ యోగ రాష్ట్ర కోఆర్డినేటర్ గౌరీ కృష్ణ



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

సహజ యోగతో శారీరక, మానసిక సమస్యలకు పరిష్కారం లభిస్తుందని సహజ యోగ రాష్ట్ర కోఆర్డినేటర్ గౌరీ కృష్ణ అన్నారు. ఆదివారం గాజిరెడ్డిపల్లిలో నూతనంగా నిర్మించిన సహజ యోగ ఆశ్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం శ్రీ మాతాజీ నిర్మలాదేవి ఆశ్రమంలో భక్తులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహజ యోగ ధ్యానమును శ్రీ మాతాజీ నిర్మలాదేవి 1970లో ప్రారంభించారు. ప్రశాంతత, ఆనందము పొందడానికి సహజ యోగ అతి సులువైన పద్ధతిని పేర్కొన్నారు. నిత్య సాధన ద్వారా జీవనము సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని అన్నారు. అనేక మానసిక వ్యాధులు, మానసిక ఒత్తిళ్ళ నుంచి విముక్తి పొందవచ్చని, జ్ఞాపకశక్తి ఏకాగ్రతను ధైర్యం మెరుగు పరుస్తుందని తెలిపారు. సహజ యోగం ద్వారా సుమారు120 దేశాలలో లక్షలాదిమంది ప్రయోజనం పొందుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు వినోద్, శ్రీనివాస్ రెడ్డి, వినయ్, సుప్రజా, జిల్లా కోఆర్డినేటర్ మొగులప్ప, ఇతర జిల్లాల నుండి భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాలు



నవతెలంగాణ-తూప్రాన్

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారుల ఆదేశాల మేరకు కళాకారుల బృందంచే ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాలను పలు గ్రామాల్లో చేపట్టారు. ఈ సందర్భంగా తూప్రాన్ మండలంలోని తూప్రాన్ నర్సంపల్లి వెంకటరత్నా పూర్ గ్రామాల్లో ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాలను సాంస్కృతిక కళాకారులచే పాటలు ఆడుతూ ప్రభుత్వ అభి వృద్ధి పథకాలను పాటల రూపంలో వివరించారు. ప్రభు త్వం చేపట్టిన అభివృద్ధి పథకాలను టీం లీడర్ యెల్ల సిద్దు లు, కారంగుల మాధవి, శివోల్ల కృష్ణ, జింక దేవదాసు, సంధుర్ల శేఖర్, ఆశ రామారావు, బిట్ల ఎల్లయ్య, టెక్మాల్ విజయలక్ష్మి, కళాకారులు బండా రు నర్సయ్య, కమ్మరి నర్సయ్య కళాబృందం సభ్యులు, పంచా యతీ కార్యదర్శి కళ్యాణితో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మున్సిపల్ సర్వే వివరాలతో ఆన్లైన్ డేటా ఎంట్రీ నమోదు ప్రారంభం

- మున్సిపల్ కమిషనర్ పి.గణేష్ రెడ్డి



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలో ఇంటింటి సర్వే వివరాలను ఆన్లైన్లో నమోదు చేసే ప్రక్రియను ప్రారంభించినట్లు మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో సేకరించిన వివరాలను శనివారం ఆన్లైన్లో నమోదు ప్రక్రియను ప్రారంభించామని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని మొత్తం 6427 ఇండ్లు సర్వే పూర్తి చేసినట్లు తెలిపారు. వాటి సర్వే వివరాలను ఆన్లైన్లో నమోదు చేయుటకు 32 మంది డాటా ఆపరేటర్లను నియమించామని, 16 కంప్యూటర్లలో నమోదు ప్రక్రియ ప్రారంభించినట్లు కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి తెలిపారు. మున్సిపల్ మేనేజర్ రఘువరన్, జూని యర్ అసిస్టెంట్ దుర్గయ్య, డాటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

నేడు ఎమ్మార్పీఎస్ మండల సమావేశం

నవతెలంగాణ-నంగునూరు : మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నేడు నంగునూరు మండల కేంద్రంలోని శ్రేష్ట ఫంక్షన్ హాల్‌లో ఎమ్మార్పీఎస్ నంగునూరు మండల సమావేశం జరుగుతుందని నంగునూరు మండలం ఇంచార్జి ఆరెపల్లి కనకయ్య మాదిగ, మండల నాయకులు కందికట్ల రాజు మాదిగ, సుండు నరసింహులు మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం విలేకరులతో వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ, ఉమ్మడి మెదక్ జిల్లా కో-ఆర్డినేటర్ మల్లిగారి యాదగిరి మాదిగ, పెరిక పరశురాములు, కృష్ణలు హాజరవుతారన్నారు. నంగునూరు మండలంలోని ప్రతి గ్రామము నుంచి ముఖ్య కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

సంకల్ప దీక్షను విజయవంతం చేయాలి



- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, మాజీ జెడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి

నవతెలంగాణ-మద్దూరు

ఈనెల 30న చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం ఏర్పాటు చేసే సంకల్ప దీక్షను విజయవంతం చేయాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, మాజీ జెడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దూల్మిట్ట మండల కేంద్రంలో జేఏసీ కన్వీనర్ సుందరగిరి భాస్కర్, అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం ఏర్పాటు చేసే సంకల్ప దీక్షకు గడపగడపకు మండల వ్యాప్తంగా ప్రజలు తరలిరావాలని కోరారు. చేర్యాల రెవెన్యూ డివిజన్ కాకపోతే దూల్మిట మండల ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ డివిజన్ సాధన కోసం దుల్మిట ప్రజలు కంకణబద్ధులై కదలి రావాలని కోరారు. అనంతరం చేర్యాల రెవెన్యూ డివిజన్ సంకల్ప దీక్ష కరపత్రాలను వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జనగామ నియోజకవర్గ అధ్యక్షులు చేర్యాల జేఏసీ యూత్ కన్వీనర్ చేట్యారి కమలాకర్ యాదవ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోల సాయిలు, మండల ప్రధాన కార్యదర్శి గద్దల మహేందర్, ప్రజాపంటు జనగాం జిల్లా అధ్యక్షులు పాకాల వెంకన్న, బీజేపీ మండల అధ్యక్షుడు రచ్చ సంతోష్, తదితరులు పాల్గొన్నారు

సీపీఐ(ఎం) మండల కన్వీనర్‌గా మామిడాల కనకయ్య



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన మామిడాల కనకయ్యను సీపీఐ(ఎం) సిద్దిపేట రూరల్ మండల కన్వీనర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం సిద్దిపేట రూరల్ మండలంలోని చింతల వెంకటయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండ శశిధర్, కాముని గోపాలస్వామి ఆధ్వర్యంలో మామిడాల కనకయ్యను ఏకగ్రీవ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశల్ పోరాడుతూ వెంట ఉండే ఎర్రజెండా పార్టీ అని అన్నారు. ఏ సమస్య వచ్చినా ప్రజల ముందు ఉండి పరిష్కారం దిశగా ఎర్రజెండా ఉంటుందని అన్నారు. నాపై నమ్మకంతో కన్వీనర్ గా ఎన్నుకున్నందుకు మండల జిల్లా నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు.

కోట్ల నిధులు ఖర్చు.. వినియోగం సున్నా





- వృధాగా ఉన్న నూతన గజ్వేల్ బస్టాండు
- రూ.5 కోట్లతో నిధులతోనిర్మించిన బస్టాండు వృధాగా ఉంది.
- ఆర్టీఏ కార్యాలయంగావినియోగంలోకి తెస్తే...

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో నిర్మించిన ఆర్టీసీ బస్టాండ్ వృధాగా పడి ఉంటుంది. ఈ బస్టాండ్‌ను ఆర్టీఏ కార్యాలయంగా మారిస్తే ఉపయోగపడుతుందని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ప్రస్తుతం ఆర్టీఏ కార్యాలయం స్టేడియంలో నిర్వహిస్తు న్నారు. వారానికి రెండు రోజులు మాత్రమే ఆర్టీఏ సేవలు గజ్వేల్ వాహనదారులకు అందుతున్నాయి. పూర్తిస్థాయిలో కార్యాలయాన్ని గజ్వేల్‌కు మార్చి స్టేడియంలో కాకుండా వృధాగా ఉన్న బస్టాండ్‌ను అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. ప్రయాణికులకు అందుబాటులో ఉండే విధంగా ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం చేపట్టాలి తప్ప కాంట్రాక్టర్, నాయకుల జేబులో నింపేసుకునేలా బస్టాండ్‌కు రూ.5 కోట్లు నిధులు కేటాయించి ప్రయాణికులకు పట్టణానికి దూరంగా నిర్మాణం చేపట్టి ప్రారంభించారు. ఇప్పుడు ప్రజలకు బస్టాండు ఎలాంటి ఉపయోగం లేకుండా పోయింది. సమీప రైతులు బస్టాండ్లో ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు వాడుకుంటున్నారు. గజ్వేల్ నడి ఒడ్డునా నిర్మించవలసిన బస్టాండ్‌ను కొందరి పాలకుల నిర్లక్ష్యంతో పట్టణానికి, ప్రయాణికులకు అందుబాటు లేకుండా నిర్మాణానికి తలపెట్టారు. బస్టాండులో చాలావరకు పనులు మిగిలిపోయి ఉన్నాయి. బస్టాండుకు కాంపౌండ్ వాల్ లేకపోవడంతో గజ్వేల్ నుంచి తూప్రాన్‌కు వెళ్లే ద్విచక్ర వాహనాల దారులు సిట్టింగ్ చేస్తున్నారు. మద్యం ప్రియులకు అడ్డగా మారడమే కాకుండా వ్యసనాలకు నిలయంగా మారింది. బస్టాండ్ చుట్టూ కాంపౌండ్ వాల్ తోపాటు సీసీ రోడ్లు వేయకుండా, కంకర వేసి వదిలేశారు. ప్రారంభ దశలో కొన్ని రోజులపాటు బస్టాండ్‌లోకి బస్సులు పోయినప్పటికీ ప్రయాణికులు అక్కడ లేకపోవడం వల్ల బస్టాండ్లోకి బస్సులు వెళ్లడం లేదు. బస్టాండ్ నిర్మాణం జరిపింది గత పాలకుల చేతివాటం కోసమే అన్నట్టు విమర్శలు ఉన్నాయి. గత ప్రభుత్వంలో కేసీఆర్ పట్టించుకోవడం వల్ల నియోజకవర్గానికి ఇన్చార్జిగా బాధ్యతలు చూసిన అప్పటి మంత్రి హరీశ్‌రావు పట్టణానికి బస్టాండ్లు దూరంగా నిర్మించి ప్రజలకు అందుబాటు లేకుండా చేసిందని విమర్శలు ప్రజలు చేస్తున్నారు. గజ్వేల్ కు మూడు బస్టాండ్లుగా మారిపోయింది. ప్రస్తుతం గజ్వేల్ పట్టణం, ప్రజ్ఞాపూర్ లో రెండు బస్టాండ్లు వేరువేరుగా నిర్మాణం జరుగుతున్నాయి. గజ్వేల్ పట్టణానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఈ బస్టాండ్ నిర్మించడం వల్ల రాత్రివేళలో ప్రయాణికులు బస్టాండ్లో దిగితే పరిస్థితి ఏమిటని ఆలోచన చేసి బస్సులు అందులోకి వెళ్లకుండా నేరుగా గజ్వేల్ బస్టాండ్‌కు చేరుకొని ప్రయాణికులను దించుతున్నారు. అక్కడ ఎలాంటి సెక్యూరిటీ లేదని రాత్రివేళ దిగుతే ఇంటికి రావడానికి మరో వాహనం ఎక్కవలసి వస్తుంది. అయినా రాత్రివేళ ఉదయం అక్కడికి ఆటోలు వెళ్లాలంటే ప్రత్యేకంగా డబ్బులు చెల్లించి తీసుకోవాల్సి వస్తుంది.

కేసీఆర్ ఆలోచనతోనే...

గజ్వేల్ పట్టణానికి నాలుగు కిలోమీటర్‌ల దూరంలో నిర్మించిన ఆర్టీసీ బస్టాండు నిర్మాణం గత ప్రభుత్వంలో కేసీఆర్ ఇచ్చిన డివిజన్‌తోనే నిర్మాణం చేపట్టారు. రింగ్ రోడ్డు సమీపంలో నిర్మించిన ఈ బస్టాండ్‌కు హైదరాబాద్, కరీంనగర్, సిద్దిపేట, సిరిసిల్ల, మంచిర్యాల, తోపాటు బస్సు డిపోలకు చెందిన బస్సులను రింగ్ రోడ్డు ద్వారా కొత్త బస్టాండ్‌కు వచ్చి వెళ్తే బాగుంటుంది. ప్రజ్ఞాపూర్‌కు వెళ్లి హైదరాబాద్, కరీంనగర్, సిద్దిపేట బస్సు ఎక్కడం తగ్గుతుందని ఆలోచన చేశారు. అంతే కాకుండా గజ్వేల్ చుట్టుపక్క ప్రజలు హైదరాబాదు, కరీంనగర్ మధ్య తిరిగే బస్సుల్లో గజ్వేల్ బస్టాండ్‌లోనే ఎక్కే అవకాశం ఉండేది.కేసీఆర్ ఆలోచన అమలు కాలేకపోయింది.

ఆర్టీఏ కార్యాలయంగా మార్చితే ఉపయోగం...

గజ్వేల్ పట్టణానికి నాలుగు కిలోమీటర్ల నిర్మించిన ఆర్టీసీ బస్టాండ్‌లో ఆర్టీవో కార్యాలయంగా మార్చితే ఉపయోగముంటుందని పలువురు వాహనదారులు అభిప్రాయపడుతున్నారు. అంతేకాకుండా వారానికి రెండు రోజులు కాకుండా శాశ్వతంగా ఇక్కడనే కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని వినియోగదారులు కోరుతున్నారు. జిల్లాల, డివిజన్ కార్యాలయం ఏర్పాటులో భాగంగా గజ్వేల్‌లో ఆర్టీఏ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. కేవలం వారానికి రెండు రోజులు ఏర్పాటు చేయడం వల్ల స్థానిక వినియోగదారులకు పెద్దగా ఉపయోగపడటం లేదు. మిగతా ఐదు రోజులు పని ఉంటే సిద్దిపేటకు వెళుతున్నారు. దీని మూలంగా ఆర్థిక భారం వినియోగదారులపై పడుతుంది. దీనిపై ఆలోచించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. కొత్త భవనం నిర్మించవలసిన అవసరం లేదని వృధాగా పడి ఉన్న నూతన బస్టాండ్‌ను ఆర్టీఏ కార్యాలయంగా మార్చి అధికారులను సిబ్బందిని నియమిస్తే సరిపోతుందని ప్రజలు అంటున్నారు.

కాంట్రాక్టర్ కోసమే నిర్మించారు



గజ్వేల్ పట్టణానికి దూరంగా నిర్మించిన బస్టాండు ప్రజలకు ఉపయోగపడుటలేదు. కాంట్రాక్టర్ల ప్రయోజనం కోసమే నిర్మించినట్లు కనిపిస్తుంది. గత పాలకులు ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేపట్టారు. గజ్వేల్ పట్టణంలో మూడు బస్టాండ్లు నిర్మించడానికి కారణం గత ప్రభుత్వంలో ఉన్న పాలకుల నిర్లక్ష్యమే అని చెప్పాలి. ఇప్పటికైనా నూతన బస్టాండ్‌ను వినియోగంలోకి తీసుకురావాలి.

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య


కొత్త బస్టాండ్ అందుబాటులోకి తీసుకురండి



రూ.కోట్ల నిధులు కేటాయించి నిర్మించిన కొత్త బస్టాండు వృధాగా ఉంది. బస్టాండ్‌ను అందుబాటులోకి తీసుకురావాలంటే ఆర్టీఏ కార్యాలయం అందులోకి మార్చడం పరిష్కారం అవుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న పెద్దలు ఆలోచన చేయాలి. క్రీడా స్టేడియంలో ఆర్టీఏ కార్యాలయం ఏర్పాటు చేయడం వల్ల క్రీడలకు అంతరాయం కలుగుతుంది. స్టేడియం భవనం నుంచి ఆర్టీఏ కార్యాలయాన్ని బస్టాండ్కు మార్చితే బాగుంటుంది. వెంటనే ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలి.

-సామాజిక కార్యకర్త బాలు కుమార్

మంత్రి దృష్టికి తీసుకపోతా




వృధాగా నూతన బస్టాండు ఉండడంతో అందులోకి ఆర్టీఏ కార్యాలయాన్ని మార్చడానికి ప్రయత్నం చేస్తాం. అంతేకాకుండా ఆర్టీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దృష్టికి తీసుకుపోతా. ఆర్టీఏ కార్యాలయంను బస్టాండులోకి తీసుకొస్తామన్నారు. పార్కింగ్ స్థలం కూడా చాలా వరకు ఉంది. స్టేడియంలో క్రీడలు నిర్వహించేందుకు వీలుగా ఉండే విధంగా ప్రయత్నం చేస్తాం. స్టేడియం నుంచి ఆర్టీఏ కార్యాలయాన్ని నూతన బస్టాండ్‌లోకి మార్చేందుకు మంత్రి దృష్టికి తీసుకుపోతాం.

-గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడి

రోడ్డు పక్కనే ప్రమాదకరంగా ట్రాన్స్ఫార్మర్లు

- పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు

నవతెలంగాణ-మద్దూరు



రోడ్డు పక్కనే ప్రమాదకరంగా విద్యుత్ శాఖ అధికారులు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడంతో ఏ సమయంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు బిక్కుబిక్కుమంటూ ప్రయాణాలు చేయవలసి వస్తుంది. మండలంలోని వల్లంపట్ల, బైరాన్ పల్లి, గ్రామాల మధ్య మూలమలుపు వద్ద విద్యుత్ అధికారులు ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేసి ట్రాన్స్ఫార్మర్‌కు రక్షణగా కంచెను ఏర్పాటు చేయకపోవడంతో ఏ సమయంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణాలు చేసే పరిస్థితి నెలకొందని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి నిర్లక్ష్యంగా రోడ్డు పక్కన ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేసిన విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకొని ట్రాన్స్ఫార్మర్‌కు కంచెను ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుకుంటున్నారు.

రెండు ఉద్యోగాలు సాధించిన యువకుడు




- కానిస్టేబుల్, గ్రూపు-4 సాధించిన చౌదారం రవి

నవతెలంగాణ-చిన్నకోడూరు

ఒక్క ఉద్యోగం సాధించడం కోసం ఏండ్ల కాలం అహర్నిశలు శ్రమిస్తే కానీ ప్రభుత్వ ఉద్యోగం సాధించడం కష్టతరం. కానీ చిన్నకోడూరు మండల పరిధిలోని చౌదారం గ్రామానికి చెందిన చౌదారం లక్ష్మి పెద్ద లింగయ్య దంపతుల కుమారుడు గత ఏడాది విడుదల చేసిన పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించి సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికై శిక్షణ పూర్తి చేసుకున్నాడు. శిక్షణ ముగుస్తున్న సమయంలోనే ఇటీవల గ్రూపు 4 ఫలితాలు విడుదల కావడంతో వార్డు ఆఫీసర్ ఉద్యోగాన్ని సాధించాడు. బాల్యం నుంచి చదువులో టాపర్ నిలుస్తున్న చౌదారం రవి 2ఉద్యోగాలు సాధించడం పట్ల బంధువులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మల్లన్నను దర్శించుకున్న రాష్ట్ర జైళ్ళ శాఖ ఐజీ

నవతెలంగాణ-కొమురవెల్లి



కొమురవెల్లి మల్లన్నను ఆదివారం రాష్ట్ర జైళ్ళ శాఖ ఐజీ మురళి బాబు కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లిం చుకున్నారు. అర్చకులు శేష వస్త్రంతో పాటు ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో, ఏఈఓ, సూపరిండెంట్, ఆలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, స్థానిక ఎస్ఐ రాజు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

ట్రాక్టర్ బ్యాటరీ చోరీ..



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని లద్నూరు గ్రామానికి చెందిన బెడద సత్తయ్య ట్రాక్టర్ బ్యాటరీని గుర్తు తెలియని వ్యక్తులు శనివారం రాత్రి దొంగిలించినట్లు బాధితుడు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు మాదిరిగానే తనకున్న పొలంలో దున్నకాలు చేపట్టి పొలంలోనే ట్రాక్టర్ను పెట్టి ఇంటికి వచ్చి ఆదివారం తెల్లవారుజామున వెళ్లి చూసేసరికి. ట్రాక్టర్ బ్యాటరీ లేదని బాధితుడు బోరున విలపిస్తూ తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బ్యాటరీ దొంగలను పట్టుకోవాలని ఆయన కోరారు.

రాజమౌళికి ఆత్మీయ సత్కారం

నవతెలంగాణ-సిద్దిపేట



సాహిత్య కృషి ద్వారా ఎనలేని కీర్తి సాధించవచ్చునని, పూర్వజన్మసం కృతంగా సాహిత్య సృజన సిద్ధిస్తుందని కథా రచయిత ఐతా చంద్రయ్య అన్నారు. ఈనెల 12న హైదరాబాద్ పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ బాల సాహిత్య పురస్కారం పొందిన ఎన్నవెళ్ళి రాజమౌళిని ఆదివారం మధ్యాహ్నం కళాభవన్ సిద్దిపేటలో ఆత్మీయ సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కాపు రమేష్, ఉండ్రాళ్ళ రాజేశం, వరుకోలు లక్ష్మయ్య, సింగీతం నరసింహారావు, బస్వ రాజ్ కుమార్, పెందోట వెంకటేశ్వర్లు, పేరణి రమేష్ లాల్, అన్నలదాస్ రాములు, డబ్బికార్ సురేందర్, చీకోటి రాములు, మిట్టపల్లి పర్శరాములు, సిద్దిరాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రియాంక గాంధీ గెలుపు పట్ల హర్షం

నవతెలంగాణ-నంగునూరు

కేరళ వయనాడ్ ఉపఎన్నికల్లో ప్రియాంక గాంధీ అత్యధిక భారీ మెజారిటీతో గెలుపొందడం హర్షణీయమని నంగునూరు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎం.డి.ఇమ్రాన్ తెలియజేశారు. స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ మనుమరాలు, రాజీవ్ గాంధీ కుమార్తె ప్రియాంక గాంధీ అన్న రాహుల్ గాంధీ కంటే భారీ మెజార్టీ రావడం శుభపరిణామని పేర్కొన్నారు. భవిష్యత్తులో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో రావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఇందిరా గాంధీని చూసినవారు ప్రియాంక గాంధీని చూస్తే ఇందిరమ్మనే తిరిగి వచ్చారనే అనే విదంగా ఉండడం భవిష్యత్తులో ప్రధాన మంత్రి అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

- కాంగ్రెస్ నాయకులు, ఫార్మర్స్ ఫస్ట్ చైర్మెన్ చక్రధర్ గౌడ్

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు గ్రామానికి చెందిన నెల్లుట్ల జనార్దన్ ఇటీవలే గుండెపోటుతో మృతి చెందాడు. నిరుపేద కుటుంబ పరిస్థితి గురించి నంగునూరు మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గోనెపల్లి శివప్రసాద్ గౌడ్ ఫోన్‌లో సిద్దిపేట కాంగ్రెస్ నాయకులు, ఫార్మర్స్ ఫస్ట్ చైర్మెన్ చక్రధర్ గౌడ్ దృష్టికి తీసికెళ్లారు. తక్షణమే చక్రధర్ గౌడ్ మృతిని కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. నంగునూరు కాంగ్రెస్ నాయకులు, మృతుని కుటుంబ సభ్యులు ఉన్నారు.

మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయాలి




నవతెలంగాణ-నంగునూరు

డిసెంబరు 1 న సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో లక్షలాది మంది తో నిర్వహించే మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయాలని మాలమహానాడు ప్రతినిధులు పిలుపునిచ్చారు. ఆదివారం నంగునూరు మండల కేంద్రంలో నంగునూరు మాల మహానాడు ఆధ్వర్యంలో మాలల సింహ గర్జన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా ఏబీసీడీ వర్గీకరణ జరపరాదని ఇది రాజ్యాంగ విరుద్ధమని తెలిపారు. మాలలపై జరుగుతున్న దుష్ప్రచారం తిప్పి కొట్టాలని గర్జనకు ఇంటికొకరు హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట మండల అధ్యక్షుడు దాసరి రమేశ్, సోషల్ మీడియా అధ్యక్షుడు రాగుల కృష్ణ, జిల్లా కన్వీనర్ అల్లిబిల్లి నర్సింగారావు, కుల పెద్ద మనుషులు బడె రాజయ్య, రాగులు ఎల్లదాస్, పులి రవి, మహేందర్, బడె సాంబయ్య, రాగుల అశోక్, నరేశ్, ప్రమోద్, తదితరులు హాజరైనారు.

భవిష్యత్ రాజ్యం కమ్యూనిస్టులదే


- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, కాముని గోపాలస్వామి



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

భవిష్యత్తులో కమ్యూనిస్టుల రాజ్యమేనని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, కాముని గోపాలస్వామి అన్నారు. ఆదివారం చింతల వెంకటయ్య అధ్యక్షతన జరిగిన మహాసభకు ముఖ్యఅతిథిగా వారు హజరై మాట్లాడుతూ పెట్టుబడి దారి విధానం పతనం కాయమన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు పెద్దలకు అనుకూల మైన నిర్ణయాలు చేస్తూ పేదలను విస్మరిస్తున్నారని విమర్శించారు. దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులు, గిరిజనులు, పేదలు మైనార్టీలు మహిళలపై దాడులు పెరుగుతున్నాయని అన్నారు. పెట్టుబడిదారులకు అనుకూలమైన ఆర్థిక విధానాలను అమలు చేస్తూ దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలను అమలు చేయటంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తుందన్నారు. అత్యంత నిరుపేదలైన వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12 వేల ఇస్తామని, అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు న్విస్తామని, మహిళలకు రూ.2500 ఇస్తామని, రైతు భరోసా ఇస్తామని, పెన్షన్ 4 వేలు అని చెప్పి అధికారంలోకి వచ్చి దాదాపు ఏడాది అవుతూన్నప్పటికీ ఏ ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయలేదని ఆరోపించారు. రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని మాటలకే పరిమితమై 40 శాతం మంది రైతుల కంటే ఎక్కువ రైతులకు రుణాలు మాఫీ చేయలేదుఅన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ తక్షణమే చేయాలని, గ్రామాల్లో, ప్రజలు తీవ్రమైన అనారోగ్య సమస్యలతో ఇబ్బందులకు గురవుతుంటే రాష్ట్ర ప్రభుత్వం పట్టి పట్టినట్లుగా వ్యవహరిస్తుంది అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పట్టణాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించి ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు రెడ్డమైన అరవింద్, మద్దూరి యాదగిరి, ఎర్రోళ్ల నవీన్, డబ్బేట మచెందర్, దుబ్బా రవి, కోటగిరి తిరుపతి, రాపోలు నర్సయ్య, దుబ్బ కనకయ్య, నర్సయ్య, చింతల రవి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం



- 26న దేశ వ్యాప్త నిరసనలు విజయవంతం చేయడి

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్నా ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దామని, ప్రజాస్వామ్య హక్కులను కాపాడుకుందామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి , ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్, హెచ్ఎమ్మెస్ జిల్లా కార్యదర్శి ఇదారి మల్లేశం, పీఆర్టీయూ జిల్లా నాయకులు శోభన్, రైతు సంగం జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, వ్యకాసం జిల్లా కార్యదర్శి రాళ్ల బండి శశిధర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతుంది. కార్పోరేట్ల ప్రయోజనం కోసం దేశ స్వాతంత్రాన్ని, స్వావలంబనను తాకట్టు పెడుతుంది. మన జాతీయ సహజ వనరులు, సంపదను, ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకోగా స్వదేశీ, విదేశీ కార్పొరేట్లకు తెగ నమ్ముతుంది. సామాన్యులకు ఆర్థిక భారాలు, పెట్టుబడుదారులకు కార్పొరేట్లకు బడా వ్యాపారస్తులకు లాభాలు కట్టపెట్టే విధంగా మోడీ ప్రభుత్వం కేంద్రంలో బడ్జెట్ ప్రవేశపెట్టింది. అనేక త్యాగాలు రక్త తర్పణతో పోరాట సాధించుకున్న 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్‌లుగా మార్చి సమ్మె హక్కులను కాలరాస్తూ, 12 గంటల పని విధానం అమలులోకి చేస్తుంది. కాంట్రాక్టు లేబర్ విధానం అన్ని రంగాల్లో మరింత పెరిగి శ్రమ దోపిడీకి హద్దే లేకుండా చేసింది. కేంద్ర బీజేపీ ప్రభుత్వ వినాశకర చర్యలను కార్మిక వర్గం, రైతంగం, వ్యవసాయ కార్మిక సంఘం ఐక్యంగా దీటుగా ఎదుర్కోవాలి. నవంబర్ 26న జిల్లా కేంద్రాల్లో నిరసనలకు జాయింట్ ప్లాట్ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్-సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు నిచ్చింది. జిల్లాలోని ప్రజలు రైతులు కార్మికులు యువత విద్యార్థులు కూలీలు సామాజిక, ప్రజా సంఘాల నాయకులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, రైతు సంగం జిల్లా అధ్యక్షులు తిరుపతిరెడ్డి, కృష్ణారెడ్డి, ఏఐటీయూసీ సహాయ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ అనాలోచిత చర్యలతో ప్రాథమిక విద్య నిర్వీర్యం

- తపస్ రాష్ట్ర కార్యదర్శి నవాత్ సురేష్



నవతెలంగాణ-సిద్దిపేట

ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో ప్రాథమిక విద్యను నిర్వీర్యం చేస్తుందని, ప్రభుత్వ చర్యలతో ప్రాథమిక పాఠశాలలో ఉన్న విద్యార్థులు ప్రయివేట్ పాఠశాల వైపు పోయే విధంగా ఉన్నారని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) రాష్ట్ర కార్యదర్శి నవాత్ సురేష్ అన్నారు. ఆదివారం స్థానిక వీఎఆర్ ఫంక్షన్ హాల్లో జిల్లా అధ్యక్షులు ఊడెం రఘువర్ధన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యా యులను ప్రభుత్వం గత నెల రోజులుగా సర్వే పేరుతో పాఠశాలకు దూరం చేసిందని, దీనితో విద్యార్థుల అభ్యస నపై తీవ్ర ప్రభావం పడిందన్నారు. ప్రభుత్వం ఆదేశాలు లేకున్నా కొంతమంది అధికారులు డాటా ఎంట్రీ విధులు కూడా ఉపాధ్యాయులే నిర్వహించాలని ఉపాధ్యాయులపై ఒత్తిడి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ గణాంక శాఖ నిర్వహించాల్సిన విధులు ఉపాధ్యాయులపై రుద్దడం సరికాదని, దీని వల్ల ప్రభుత్వ పాఠశాలలు మూతపడే అవకాశం ఉంద న్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించడానికి ప్రయత్నం చేస్తుంటే, ప్రభుత్వం వారిని బోధనేతర విధులకు వినియోగిస్తూ పేద విద్యార్థుల బోధన అభ్యసన ప్రక్రియ కుంటుపడే చర్యలు తీసుకుంటుం దని అన్నారు. సెలవు దినాల్లో కూడా ఉపాధ్యాయులు కుల గణన సర్వేలో పాల్గొని ప్రభుత్వం ఇచ్చిన విధులు సక్రమం గా నిర్వర్తిస్తున్నారని, వారికి వెంటనే గౌరవ వేతనం, సీసీఎల్ లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనాకర్ రెడ్డి, రాష్ట్ర బాధ్యులు మహేందర్ రెడ్డి, జిల్లా బాధ్యులు శశి కుమార్, శ్రీనివాస్, కుమార్, స్వామి గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, కిష్టారెడ్డి, శ్రీకాంత్, రమేష్, చంద్రమౌళి కార్యకర్తలు పాల్గొన్నారు.

28 నుంచి జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ ప్రదర్శన

- జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి




నవతెలంగాణ-సిద్దిపేట

జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన 2024-25 , ఇన్స్పైర్ అవార్డుల ప్రాజెక్టుల ప్రదర్శన 2023-24 లను నిర్వహించును న్నామని జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆదివారం మండల విద్యాశాఖ అధికారులను కన్వీనర్లుగా, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులను కో-కన్వీనర్లుగా నియమిస్తూ వారితో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 28 నుంచి 30 వరకు రెండు కార్యక్రమాలకు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల సిద్దిపేట వేదిక కానున్నదని, ఇన్స్పైర్ అవార్డులకు గాను ఎంపికైన 188 మంది విద్యార్థులు వారు గత ఏడాది నామినేషన్ చేసుకున్న అంశాల్లో ఎటువంటి మార్పు లేకుండా తమ ప్రదర్శనలతో తప్పనిసరిగా హాజరు కావాలని, అలాగే జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనికి ముందుగా గుగుల్ ఫారం ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి అయినందున, రిజిస్ట్రేషన్ చేసుకున్న 250 మంది విద్యార్థు లు తాము నమోదు చేసుకున్న ఉప అంశాల వారీగా, ప్రదర్శనలను రూపొందించుకొని హాజరు కావలసి ఉంటుందని తెలిపారు. ఒక ప్రదర్శనతో ఒక విద్యార్థి రావలసిందిగా సంబంధిత ప్రధానోపాధ్యాయులకు తెలిపామన్నారు. విద్యా ర్థులు తమ ప్రదర్శన వెంట ముందుగానే అందజేయబడ్డ రిజిస్ట్రేషన్ ఫారం నింపి సంబంధిత ప్రధానోపాధ్యాయిని సంతకం చేయించి విద్యార్థి , గైడ్ ఉపాధ్యాయుడు ఈనెల 28న ఉదయం 9 గంటలకు ప్రదర్శన ప్రాంగానమైన ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు హాజరై కేటాయించిన స్థలంలో ప్రదర్శనను అమర్చుకోవాలని సూచించారు. ముగింపు సమావేశంలో విజేతలకు అతిథుల చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేయబడతాయని తెలిపారు. మరింత సమాచారం కొరకు జిల్లా సైన్స్ అధికారి కల్లేపల్లి శ్రీనివాస్‌ను కలవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కల్లెపల్లి శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారులు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆదివారం తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి భత్తుల అభిషేక్ భాను



నవతెలంగాణ-సిద్దిపేట

ఆదివారం సెలవు ఇవ్వకుండా ర్యాంకుల పేరిట తరగతులు నిర్వహిస్తు విద్యార్థులను మానసికంగా వేధిస్తున్న ప్రయివేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి బత్తుల అభిషేక్ భాను విద్యాశాఖ అధికారులను కోరారు. ఆదివారం పట్టణంలో తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలలను ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వ ర్యంలో బంద్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం మానసిక వికాసానికి విద్యార్థులకు ప్రభుత్వం సెలవు రోజుగా ప్రకటిస్తే సిద్దిపేట పట్టణం లో ఉన్న ప్రయివేట్, కార్పొరేట్ యాజమాన్యాలు విద్యార్థులకు స్పెషల్ క్లాసుల పేరిట, ర్యాంక్‌ల పేరిట అక్రమంగా స్కూ ల్స్ నడుపుతున్నయానీ ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలో అనేక ప్రయివేట్ స్కూలు ఎలాంటి పర్మిషన్లు లేకుండా నడిపిస్తూ విద్యార్థులపై ఒత్తిడి తీసుకురావడం జరుగుతుం దనీ, రెండు శ్రీ చైతన్య బ్రాంచ్‌లు, మెరీడియన్ స్కూల్ ని బైక్ కట్ చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థుల స్వయం గా తమ ఇబ్బందులను ఎస్ఎఫ్ఐ దృష్టికి తీసుకువచ్చారని, అందుకే పలు పాఠశాలలను సందర్శించి, ఆదివారం తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలలను బందు చేయించడం జరిగిందన్నారు. మండల, జిల్లా విద్యాశాఖ అధికారు పట్టిం చుకోకపోవడం మూలంగానే ప్రవేట్ విద్యాసంస్థల యాజ మాన్యాలు ఇస్టారితిగా తరగతులు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ఎంఈఓ, డిఈఓ లు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు అండగా ఉన్నారని ఆరోపించారు. విద్యార్థుల పైన ఒత్తిడి చేస్తున్న స్కూల్ పైన జిల్లా కలెక్టర్ దగ్గరికి కూడా వెళ్లి పిర్యాదు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు అజయ్, ప్రవీ ణ్, నవదీప్ తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే..



నవతెలంగాణ-తొగుట

ఆపదలో అండగా నిలు స్తూ దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి నిలుస్తున్నాడని, అందుకు ఆయకు కృతజ్ఞతలని మండల బీఆర్ఎస్ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను పంపిణి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన పాత్కుల మహిపాల్‌కు రూ. 9వేలు, మల్లవ్వకు రూ. 15వేలు ఎమ్మెల్యే సహకారంతో మంజూరయ్యాయని పేర్కొన్నారు. ప్రజల కష్టాల్లో పాలుపంచుకుంటూ భరోసా ఇస్తున్న ఎమ్మె ల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ముందుకు సాగుతున్నారని అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బండారు స్వామి గౌడ్, పిట్ల వెంకటయ్య, పులిగారి లక్ష్మణ్, ఈదుగళ్ల పర్శ రాములు, నాగయ్య, జహంగీర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
సోమవారం | 25 నవంబర్ 2024 | www.navatelangana.com

రోడ్డు ప్రమాదాలను అరికట్టాలి

-గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి

నవతెలంగాణ-రాయపోల్



వాహనదారులు రోడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని రోడ్డు ప్రమాదాలు అరికట్టడానికి సహకరించాలని గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి అన్నారు. ఆదివారం రాయపోల్ మండలంలోని రాయపోల్, వడ్డేపల్లి రోడ్డు మూలమలుపుల వద్ద ప్రమాదాలు జరిగే స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ వాహనాలు నడపాలన్నారు. రాయపోల్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వడ్డేపల్లి గుర్రాల సోఫా మూలమలుపుల వద్ద తరచూ రోడ్డు ప్రమాదంలో జరుగుతున్నాయని, ప్రాణం నష్టాలు కూడా జరుగుతున్నాయి. కాబట్టి రోడ్డు ప్రమాదాల నివారణకు తగు జాగ్రత్త చర్యలు తీసుకోబడతాయని దానికి ప్రయాణికులు వాహనదారులు కూడా సహకరించాలన్నారు. రహదారులు, భవన నిర్మాణ శాఖ అధికారులతో మాట్లాడి సూచిక బోర్డులు లేదా స్టాపర్లు ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తొగుట సీఐ షేక్ లతీఫ్, రాయపోల్ ఎస్సై రఘుపతి, పోలీస్ సిబ్బంది మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

-కాంగ్రెస్ మండల ఉపాధ్యాక్షులు ర్యాకం యాదగిరి

నవతెలంగాణ-మర్కుక్



అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ మండల ఉపాధ్యాక్షులు ర్యాకం యాదగిరి అన్నారు.ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అయా రంగాలతో పాటు వ్యవసాయ రంగానికి సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని తెలంగాణ అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్‌తోనే సాధ్యమని రైతులకు రుణమాఫీ చేయడం రైతులు ఎంతో ఆనందంలో ఉన్నారన్నారు. గత పదేండ్లుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ రైతులకు చేసిందేమీ లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయాలని లక్ష్యంతోనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి రైతుల వెన్నుముక్కగా నిలిచారన్నారు. ఇంద్రమ్మ రాజ్యంతోనే పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు వెంకట్రావుపేట విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-తొగుట



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జీఎఫ్) రాష్ట్రస్థాయి అండర్ 17 నెట్ బాల్ పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేంకట్రావుపేట విద్యార్థి బీ. అనీష్ ఎంపికయ్యాడని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నయీమా కౌసర్, పిడి కనకయ్య తెలిపారు. ప్రెస్ నోట్ ద్వారా వారు తెలిపిన సమాచారం ప్రకారం ఇటీవల ప్రజ్ఞాపూర్ పాఠశాలలో జరిగిన ఎస్జీఎఫ్ అండర్ 17 విభాగంలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరచి సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థి ఈ నెలలో మహబూబాబాద్ జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

ఉత్సాహంగా కొనసాగుతున్న సీఎం క్రికెట్ కప్పు

నవతెలంగాణ-సిద్దిపేట



ఉత్సాహ వాతావరణంలో సీఎం క్రికెట్ కప్ టోర్నీ పోటీలు జరుగుతున్నాయి. ఆదివారం నిర్వాహకులు, కాంగ్రెస్ నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మొదటి మ్యాచ్‌లో మిట్టపల్లి, మల్యాలకు పోటీ జరగగా మిట్టపల్లి గెలిచిందని, రెండవ మ్యాచ్‌లో మాచాపూర్, రాఘవాపూర్ గ్రామాల మధ్య పోటీ జరగగా మాచాపూర్ గెలిచిందని తెలిపారు. మూడో మ్యాచ్ ఎన్సాన్ పల్లి, పాలమాకుల మధ్య జరగగా పాలమాకుల గెలిచిందని, నాలుగో మ్యాచ్ నర్సాపూర్ స్టార్ యూత్, టీం సహారా మధ్య జరగగా టీం సహారా గెలుపొందిందని తెలిపారు. ప్రతిభ కనబరిచిన వారికి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు ఇచ్చినట్లు తెలిపారు.



రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలో విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-కొండపాక

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లో ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో కొండపాక మండలం సిరసనగండ్ల ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి తృతీయ బహుమతి పొందినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పెద్ద విఠల్ తెలిపారు. అండర్ 14 బాలుర విభాగంలో రేవంత్ అనిల్ లు హృదయ బహుమతి సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.

ప్రజా సంకల్ప దీక్షకు మద్దతు...

-కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాలను రెవిన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 30న మండల కేంద్రంలో తలపెట్టిన ప్రజా సంకల్ప దీక్షకు మద్దతు ప్రకటిస్తున్నట్లు కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జి, కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. జేఏసీ నాయకులు సంకల్ప దీక్షకు మద్దతు తెలపాలని కొమ్మూరిని కోరగా పై విధంగా అన్నారు. అనంతరం కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ చేర్యాలను రెవెన్యూ డివిజన్ ఏర్పాటు తోపాటు చేర్యాల అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం కావాలని, నాలుగు మండలాలు జనగామ జిల్లాలో కలుపుతూ చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని కోరారు. అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాలు ఒకే జిల్లాలో ఉండాలన్నారు. కాంగ్రెస్ పార్టీ రెవెన్యూ డివిజన్ జేఏసీకి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏఎంసీ చైర్ పర్సన్ నల్ల నాగుల శ్వేత,కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి పూర్మ ఆగం రెడ్డి, మండల అధ్యక్షులు కొమ్ముురవి, పట్టణ అధ్యక్షులు మంచాల చిరంజీవులు, మాజీ జెడ్పీటీసీ కొమ్ము నర్సింగరావు, దాసరి శ్రీకాంత్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజ మల్లేశం, కౌన్సిలర్స్ ముస్త్యాల యాదగిరి, ఆడెపు నరేందర్, చెవిటి లింగం, మార్కెట్ డైరెక్టర్ తడక లింగం,మహిళా సంఘం జిల్లా కార్యదర్శి తోళ్ల రాజేశ్వరి, పట్టణ అధ్యక్షురాలు వంగ జయలక్ష్మి, నాయకులు తాళ్ళపల్లి రమేష్, అవుశర్ల యాదయ్య, ఎండి. కాజా, వెలగల దుర్గయ్య పాల్గొన్నారు.

అనుమానస్పదంగా వివాహిత మృతి

నవతెలంగాణ- రాయపోల్



అనుమానస్పదంగా వివాహిత మృతి చెందిన సంఘటన దౌల్తాబాద్ మండల కేంద్రంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన ఇమ్మడి కిషన్ వృత్తిరీత్య ఆర్ఎంపీ వైద్యుడు. మొదటి భార్య పద్మ అనారోగ్యంతో కొన్ని ఏండ్ల క్రితం మృతి చెందింది. మొదటి భార్యకు ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు. మొదటి భార్య మృతి చెందడంతో రెండు ఏండ్ల క్రితం నిర్మల్ పట్టణానికి చెందిన ప్రవీణను రెండవ వివాహం చేసుకున్నాడు. పెళ్లి జరిగిన కొద్ది రోజుల నుండే డబ్బుల విషయంలో తరుచూ భార్యాభర్తలకు గొడవలు జరిగేవి. మొదటి భార్య పెద్ద కుమారుడైన శ్రీనివాస్ అతని భార్య మూలంగానే గొడవలు జరుగుతున్నట్లు స్థానికులు తెలిపారు. ఇమ్మడి కిషన్ హనుమాన్ దేవాలయం పునప్రతిష్ఠ కోసం హనుమాన్ దీక్ష ధరించాడు. దీక్షలోనే ఆదివారం ఇంటికి వచ్చి భార్యతో గొడవపడి కొట్టి తిరిగి ఆలయం వద్దకు వెళ్ళాడు. ఆ సమయంలో కొడుకు శ్రీనివాస్ భార్యతో సహా ఇంట్లోనే ఉన్నారు. మధ్యాహ్నం 3:00 గంటల ప్రాంతంలో ఆత్మహత్య చేసుకున్నట్లు మృతురాలి భర్త ఇమ్మడి కిషన్ స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించగా చేతులపై దెబ్బలు కనిపించాయి. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మృతురాలి బంధువులు వచ్చేవరకు మృతదేహాన్ని ఇక్కడే ఉంచాలని అడ్డుకున్నారు. మృతురాలి చేతులకు గాయాలు ఉన్నందున మృతి పై అనుమానాలు ఉన్నాయని మృతురాలి బంధువులు వచ్చేవరకు మృతదేహాన్ని ఇక్కడే ఉంచాలని స్థానిక అడ్డుకున్నారు. పోలీసులు మృతురాలి ఇంట్లోనే మృతదేహాన్ని ఉంచారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

శ్రమకు దక్కిన విజయం

- కష్టపడి పేదరికం జయించిన యువకుడు
- ఓ వైపు ఉద్యోగం చేస్తూనే ప్రభుత్వ ఉద్యోగం సాధించిన విజయ్
- విద్యాభ్యాసమంత ప్రభుత్వ విద్య సంస్థల్లోనే
- యువతకు ఆదర్శంగా నిలుస్తున్న విజయ్

నవతెలంగాణ- రాయపోల్



ప్రభుత్వ ఉద్యోగం అనేది నేటి రోజుల్లో చదువుకున్న ప్రతి ఒక్కరి కల దానికోసం ఏండ్ల తరబడి కోచింగ్, స్టడీ సెంటర్‌ల్లో ప్రిపరేషన్ కొనసాగిస్తూ ముందుకు సాగితే తప్ప ప్రస్తుత పరిస్థితుల్లో పోటీని తట్టుకొని నిలబడడం కష్టంగా మారింది. అలాంటి ప్రభుత్వ ఉద్యోగాన్ని ఓవైపు, కుటుంబ పోషణ కోసం ప్రయివేటు సంస్థలో ఉద్యోగం చేస్తూనే మరోవైపు తన కల అయిన ప్రభుత్వ ఉద్యోగం సంపాదించడం కోసం తనకు ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోని ప్రణాళికబద్ధంగా ముందుకు సాగాడు. ఆ యువకుని సంకల్పం, ఆత్మవిశ్వాసం, అలుపెరుగని శ్రమ వెరసి గ్రూప్-4 ఉద్యోగం పొందే వరకు నడిపించింది. ఇటీవలనే ముగిసిన తెలంగాణ గ్రూప్-1 మెయిన్స్ కూడా రాసిన ఆ యువకుడు, భవిష్యత్తులో సివిల్ సర్వెంట్‌గా పని చేయాలన్నదే తన ఆశయమని చెబుతున్నాడు. ఆ యువకుడే దౌల్తాబాద్ మండలం ముబారస్ పూర్ గ్రామానికి చెందిన నీరుడి విజయ్.

పేదరికంతో పదునెక్కిన వ్యక్తిత్వం

ముబారస్‌పూర్ గ్రామానికి చెందిన నీరుడు నర్సవ్వ -రాములు దంపతుల కుమారుడైన విజయ్ ఒకటో తరగతి నుంచి ముబారస్ పూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుకున్నాడు. ఆరు నుంచి పదో తరగతి వరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముబారస్‌పూర్‌లో విద్యను అభ్యసించారు. చదువులో చురుకుగా ఉండే విజయ్ దౌల్తాబాద్ ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో ఇంటర్ పూర్తి చేశాడు. హైదరాబాద్‌లో ఇంజనీరింగ్‌లో సీటు సంపాదించి ఉన్నత విద్య పూర్తి చేశాడు. తండ్రి రాములు మిషన్ భగీరథలో రోజువారి కూలీగా పని చేస్తుండగా, తల్లి నర్సమ్మ బీడీలు చూడుతూ కుటుంబాన్ని పోషిస్తుంది. చిన్ననాటి నుంచి కుటుంబ పరిస్థితులు చూస్తూ పెరిగిన విజయ్ తన సమస్యలకు పరిష్కారం ప్రభుత్వ ఉద్యోగమేనని నమ్మాడు. నమ్మిన బాటలోనే పరీక్షలకు సిద్ధమవుతూ ముందుకు సాగుతూ విజయం సాధించారు.

కరోనా కాలం విజయానికి మూలం

ప్రపంచాన్ని వణికించిన కరోనా సమయంలో ఏలా బతుకుతామని ప్రపంచమంతా అల్లాడిపోతుంటే విజయ్ మాత్రం తన లక్ష్యసాధన కోసం ఆ సమయాన్ని వెచ్చించాడు. రోజు ఉదయం నుంచి ప్రభుత్వ ఉద్యోగ పరీక్షకు అవసరమైన కంటెంట్ ను యూట్యూబ్ ద్వారా క్లాసులు వింటూ నోట్స్ రాసుకున్నాడు. ఇప్పటికే జీవితంలో విజయం సాధించిన అనేక మంది జీవిత గాథలను విని స్ఫూర్తిని పొందాడు. ఆ స్ఫూర్తితోనే సోషల్ మీడియాలో వచ్చిన కంటెంట్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకున్నాడు. దాని ద్వారా గ్రూప్-4 ఉద్యోగం సాధించడంతోపాటు, ఇటీవల ముగిసిన తెలంగాణ గ్రూప్-1 ప్రిలిమ్స్ అర్హత సాధించి మెయిన్స్ కూడా రాశాడు. ప్రస్తుతం గ్రూప్-3 పరీక్షలు రాయగా, డిసెంబర్ లో జరిగే గ్రూప్-2 పరీక్షల కోసం ప్రస్తుతం విజయ్ సిద్ధపడుతున్నాడు.

అమ్మానాన్నల కష్టమే నడిపించింది



చిన్ననాటి నుంచి అమ్మానాన్న కష్టం చూస్తూ పెరిగాను. వారి కష్టాలే నాలో మరింత కసిని పెంచాయి. ఎలాగైనా ప్రభుత్వ ఉద్యోగం సంపాదించి వారి కష్టానికి తగిన ఫలితం దక్కుతుంది అనుకున్నాను. దాని కోసమే ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాను. భవిష్యత్తులో మరింత ఉన్నతమైన ఉద్యోగం కోసం ప్రయత్నం కొనసాగిస్తా. సివిల్ సర్వెంట్ గా పేద ప్రజల అభ్యున్నతికి పనిచేయాలనేది నా ఆశయం.

-నీరుడి విజయ్, ముబారస్ పూర్

చాలా సంతోషంగా ఉంది



మా కుమారుడు ప్రభుత్వ ఉద్యోగం సంపాదించడం చాలా సంతోషంగా ఉంది. చిన్నప్పటి నుంచి చాలా కష్టపడి చదువుకున్నాడు. కుటుంబం కోసం ఉద్యోగం చేస్తూనే ప్రభుత్వ ఉద్యోగం సాధించడం చాలా గర్వంగా ఉంది. మా శ్రమకు తగ్గ ఫలితాన్ని ఇస్తాడని నమ్మకం మాకు మొదటి నుంచి ఉంది. మా నమ్మకం నిలబెట్టి ప్రభుత్వ ఉద్యోగం సాధించడం చాలా సంతోషకరం.

-నీరుడి నర్సవ్వ- రాములు, (విజయ్ తల్లిదండ్రులు)

సీపీఐ(ఎం) జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయండి

- ఇంటింటి ప్రచారం చేస్తున్న ఆ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల స్వామి

నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్



సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ సీనియర్ నాయకులు బండ్ల స్వామి అన్నారు. ఆదివారం ఆర్అండ్ఆర్ కాలనీ ఏటిగడ్డ కిష్టాపూర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 డిసెంబర్ 1-2 తేదిల్లో గజ్వేల్ పట్టణంలో జరుగు జిల్లా మూడో మహాసభలను నిర్వహిస్తున్నామన్నారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టు కొరకు భూసేకరణ సందర్భంలోనే సీపీఐ(ఎం) పార్టీగా నిర్వాసితులకు 2013 చట్ట ప్రకారం భూ సేకరణ గురించి పోరాటం చేసిందని గుర్తుకు చేశారు. నిర్వాసితులను అన్ని విధాల ఆదుకునే విధంగా ప్యాకేజీలు పరిహారాలు సకాలంలో ఇవ్వాలని డిమాండ్ చేసిందన్నారు. నిర్వాసితులకు, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరిందన్నారు. నిర్వాసితుల కోసం నిర్మిస్తున్న కాలనీలో గుడికి, గుడి బడికి బడి ఇతర మౌలిక వసతులు, సౌకర్యాలు పూర్తయిన తర్వాతనే గ్రామాలు ఖాళీ చేపించాలని ప్రతిపాదించమన్నారు. గతంలోని బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కోరుతూ ఉద్యమాలు నిర్వహించామన్నారు. ఆ సమయంలో కాల్పులు జరిగిన ఘటనలో సీపీఐ(ఎం) నాయకులు అరెస్టు అయి జైలు జీవితం గడిపినారన్నారు. నిర్వాసితులను ఆదుకోవడంలో గతంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. గతంలో నిర్వాసితుల కోసం చేసిన పోరాటాలకు ప్రస్తుత అధికారంలో ఉన్న కాంగ్రెస్ మద్దతు తెలిపిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నప్పటికీ నిర్వాసితుల సమస్యలపై దృష్టి సారించడంలేదని పేర్కొన్నారు. వెంటనే నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని త్వరలో జరగబోయే మహాసభలో ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్మికుల, కర్షకుల, పేద ప్రజల పక్షాన నిరంతరం కృషి చేస్తున్న జిల్లా మహాసభలలో మీరు భాగస్వాములై మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వెంకటాచారి, కాలనీవాసులు, పాల్గొన్నారు.

మూఢనమ్మకాల నిర్మూలనలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

- జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు బాలరాజ్

నవతెలంగాణ-సిద్ధిపేట



విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించుట, అదేవిధంగా సమాజంలో మూఢనమ్మకాలను నిర్మూలించడంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు బాలరాజ్ అన్నారు. ప్రపంచ జీవపరిణామ దినోత్సవం (నవంబర్ 24) పురస్కరించుకొని జన విజ్ఞాన వేదిక తెలంగాణ జిల్లా కమిటి పట్టణ ప్రెస్ క్లబ్ లో జీవపరిణామ సిద్ధాంత ప్రచారోద్యమ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ, గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవులు తమ లక్షణాలను పూర్వ జీవుల నుంచి పొందుతాయని, జీవ పరిణామ క్రమంలో వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా మార్పు చెందుతాయని అన్నారు. జిల్లా అధ్యక్షులు తుమ్మ సత్యం మాట్లాడుతూ చార్లెస్ డార్విన్ ప్రపంచ వ్యాప్తంగా అనేక దీవులను సందర్శించి అక్కడ ఉంటున్న వివిధ రకాల జీవులను పరిశీలించి, ఆప్రాంతాలలో దొరికిన శిలాజలాలను (ఫాజిల్సు) సేకరించి, వాటిపైన అనేక ఏండ్ల పరిశోధించి, తర్కించి 1859 నవంబర్ 24 న జీవుల పుట్టుక జాతుల ఆవిర్భావం(ఆరిజిన్ ఆఫ్ స్పీసెస్) పేరుతో చార్లెస్ డార్విన్ పుస్తకాన్ని రచించి, ఆవిష్కరించడం జరిగిందని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కనకరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఈరోజు నుండి ఫిబ్రవరి 28 రోజు వరకు రాష్ట్ర వ్యాప్తంగా అనేక సదస్సులు, సమావేశాలు జరుగనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు రామచంద్రం, కార్యదర్శి కే ప్రశాంత్, చెకుముకి కోకన్వీనర్ ప్రవీణ్, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు వలి అహ్మద్, ప్రధాన కార్యదర్శి యాదగిరి, యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ కోశాధికారి లక్ష్మారెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, రవి, యాదగిరి, కనకయ్య, రవీందర్, మహిళా ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా నిర్మాణాలు చేపట్టరాదు

- గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి

నవతెలంగాణ-రాయపోల్



ప్రభుత్వ భూములలో ముందస్తు అనుమతులు లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి అన్నారు. ఆదివారం రాయపోల్ మండలం రామారం గ్రామ శివారులోని సర్వే నం.481 ప్రభుత్వ భూమిలో ఎటువంటి ముందస్తు అనుమతి లేకుండా దర్గా నిర్మాణం చేపడుతున్న స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ స్థలంలో అనుమతి లేకుండా దర్గా నిర్మాణం చేపడుతున్నారని రాయపోల్ బీజేపీ మండల అధ్యక్షులు రాజా గౌడ్ చేసిన ఫిర్యాదు మేరకు తొగుల సిఐ, రాయపోల్ ఎస్సైలతో కలిసి అట్టి నిర్మాణాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. ముందస్తు అనుమతి పత్రాలు లేకూడా ఎవ్వరు ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేపట్టరాదని, నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా నిర్మాణాలు చేపడితే సంబంధిత అధికారుల ద్వారా చట్ట పరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. దర్గా నిర్మాణానికి సంబంధించిన అనుమతుల విషయంలో విచారణ జరుపవలసిందిగా రాయపోల్ తహసీల్దార్, గజ్వేల్ ఆర్డీవోలకు లేఖ రాయడం జరిగిందని, వారి విచారణకు అనుగుణంగా తదుపరి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తొగుట సీఐ షేక్ లతీఫ్, రాయపోల్ ఎస్సై విక్కుర్తి రఘుపతి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా ఎస్టీ విద్యార్థుల హాస్టల్

- డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్



ఎస్టీ విద్యార్థుల హాస్టల్ సమసస్యలు పరిష్కారంలో నిర్లక్ష్య వివక్ష వైఖరి విడాలని డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం గజ్వేల్ ఎస్టీ విద్యార్థుల హాస్టల్‌ను సందర్శించారు. అక్కడి సమస్యలు చూసి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్టీ హాస్టల్ స్లాబ్ పెచ్చులూడంతో ఎప్పుడు వర్షం వచ్చిన పెచ్చులు ఊడి మిదపడుతాయోనని విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. హాస్టల్ గదుల్లో వణుకుతూ నిద్రపొవల్సిన పరిస్థితి ఉందన్నారు. దోమతెరలు లేక కిటికీలోంచి విషపురుగులు వచ్చి మలేరియా,డేంగ్యూ వంటి ప్రాణాంతక వ్యాదులు వచ్చే ప్రమాదముందన్నారు. గత ఆరేడు సంవత్సరాలుగా విద్యర్థుల తరగతులు మారుతున్న ట్రంకు పెట్టలు మాత్రం మారక పోవడం సమంజసం కాదన్నారు. విరిగిన పెట్టలతో సర్దుకుంటున్న విద్యార్థులు,ప్రహరి గోడలేక పందులు, కుక్కలు, విష స్వర్పాలు స్వైరా విహరం చేస్తున్న పరిస్తుందన్నారు. విరిగిన బాత్ రూం డోర్లతో విద్యార్థులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఒక వైపు రాష్ట్రంలో వాంకిడి గిరిజన గురుకులంలో ఫుడ్ పాయిజన్ తో అనారోగ్యం పాలైన పరిస్థితి కనబడుతుందన్నారు. అక్కడ విద్యార్థులు 25 రోజులుగా నిమ్స్ ఆస్పత్రిలో వెంటిలేటర్ పై కొట్టుమిట్టాడుతున్నరని పేర్కొన్నారు. నల్లగొండ జిల్లాలో పాము కాటుకు గురై ఆసుపత్రిలో చికిత్సపొందున్న తీరుకనిపిస్తుందన్నారు. మరో జిల్లా నారయణపేట్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ పాయిజన్ 50 మంది బెడ్డిక్కిన వైనం కనిపిస్తుందన్నారు. ఈ ఎస్టీ హాస్టల్ సమస్య పరిష్కరించడంలో నిర్లక్ష్యమెందుకో అర్థంకావడంలేదన్నారు.ఈ సమస్యలపై గతంలో స్థానికి తహసీల్దార్‌కు, ప్రజావాణిలో కాలెక్టర్ కార్యలయంలో పిర్యాదుచేసిన, పరిష్కారం కాక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వేంటనే అధికార యంత్రాంగం స్పందించి హస్టల్ సమస్యలను పరిష్కారించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ నాయకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర నిధులను రాష్ట్రం ఇస్తున్నట్టుగా చెప్పుకోవడం సరికాదు

నవతెలంగాణ-తొగుట



కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు చెప్పు కోవడం విడ్డూరంగా ఉందని బీజేపీ మండల అధ్యక్షులు చిక్కుడు చంద్రం ఆరోపించారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా మండలానికి నిధులు మంజూరు చేస్తే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇష్టాన్ని రీతిగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. రాష్ట్రం నుంచి ఎనిమిది మంది ఎంపీలు ఉన్న వారికి సమాచారం ఇవ్వకుండా కేంద్ర నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం వారి నాయకులకు అనువుగా ఉన్న గ్రామాల్లో కేటాయించడం ఏమిటని ప్రశ్నించారు. మంజూరైన నిధులు అధికారులకు ఆయా గ్రామాల నాయకులు చర్చించి అవసరం ఉన్న గ్రామాలకు నిధులు కేటాయించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ నాయకులు అధికారులను బెదిరిస్తూ అడ్డదిడ్డంగా నిధులు కేటాయించుకొని గ్రామాల అభివృద్ధికి అడ్డు నిలుస్తున్నారని అన్నారు.

గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-తొగుట



గ్రామాలను అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేసిన ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు అక్కం స్వామి అన్నారు. ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ మండలం లోని తుక్కపూర్, గుడికందుల గ్రామాలకు రూ.30 లక్షల చొప్పున రెండు గ్రామాలకు రూ. 55 లక్షలు సీసీ రోడ్ల నిర్మాణం కోసం నిధుల మంజూరుకు కృషి చేయడం హర్షణీయం అన్నారు. జిల్లా ఇన్చా ర్జి మంత్రి, కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి గ్రామాల అభవృద్ధికి కృషి చేసినందుకు కాంగ్రెస్ నాయకు లు, ఆయ గ్రామాల ప్రజలతో కలిసి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గాంధరి నరేందర్ రెడ్డి, మండల ప్రధా న కార్యదర్శి చిక్కుడు ఉప్పలయ్య, గ్రామకమిటి అధ్యక్షుడు బరైకల స్వామి, కుంభం బాల్ రెడ్డి,నాయకులు గోపాల్, భాస్కర్, కర్ణాకర్ శ్రీకంత్, భాస్కర్ రెడ్డి, రాంరెడ్డి, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మాలల సింహగర్జనకు తరలిరావాలి

- ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సిద్దిపేట జిల్లా కన్వీనర్ గుడుమల్ల సత్తయ్య

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

మాలల సింహ గర్జన సభకు హుస్నాబాద్ నియోజకవర్గం లోని మాలలు అందరూ ప్రతి ఇంటి నుంచి కదిలి రావాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సిద్దిపేట జిల్లా కన్వీనర్ గుడుమల్ల సత్తయ్య అన్నారు. ఆదివారం తెలంగాణ మాల మహానాడు ఆధ్వర్యంలో హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో డిసెంబర్ 1న పరేడ్ గ్రౌండ్‌లో జరగబోయే మాలల సింహగర్జన పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలలపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొడుతూ , రాష్ట్రంలోని మాలలు అతి తక్కువ జనాభా ఉన్నారని చేస్తున్న ప్రచారాన్ని అబద్ధమని నిరూపిస్తూ మాల, మాల అనుబంధ కులాల సభ్యులందరూ రావాలన్నారు. హైదరాబాద్ నగరాన్ని దిగ్బంధనం చేస్తూ మాలల ఐక్యతను చాటుతూ 30 లక్షల జనాభాను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చూపిస్తూ తగిన విధంగా బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బోజు రవీందర్ ,లీగల్ సెల్ అడ్వైజర్ సావుల రాజమౌళి, పట్టణ కన్వీనర్ సావుల శ్రీనివాస్ ,నోముల బాలయ్య, కో కన్వీనర్ సావుల రమేష్, దండి కొమురయ్య, మాల మహానాడు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



పాత్ ఫైండర్ జిల్లాస్థాయి పోటీ పరీక్ష బ్రోచర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కొండపాక

లీడ్ లైఫ్ హ్యాపీలీ సంస్థ నిర్వహిస్తున్న పాత్ ఫైండర్ పోటీ పరీక్ష బ్రోచర్‌ను ఆదివారం జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. లీడ్ లైఫ్ హ్యాపీలీ సంస్థ వ్యవస్థాపకులు కోణం శ్రీకాంత్, శిరీష జిల్లా స్థాయిలో ఉన్న అన్ని ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్నటువంటి 6 ,7, 8 వ తరగతి విద్యార్థులకు గణిత శాస్త్రంలో వివిధ అంశాలలో వారి ఆలోచన విధానం పెంపొందించాలన్న ఉద్దేశంతో దీనిని నిర్వహిస్తున్నారు. మొదటి విడతగా డిసెంబర్ 28 న పాఠశాల స్థాయిలో పరీక్ష జరగబోతుందని అలాగే జిల్లా స్థాయిలో ఉత్తమ విద్యార్థులందరికీ ఫిబ్రవరి 8 న పరీక్ష జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీ పరీక్షలో ప్రతి ఒక్క పాఠశాల విద్యార్థులు పాల్గొని అవగాహన పెంచుకోవాలని, భవిష్యత్తులో వారికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఎలాంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. ఫిబ్రవరి 8న జరిగే చివరి పోటీ పరీక్షలో విజేతలైన విద్యార్థులకు రూ.50 వేల విలువైన నగదు బహుమతులు, సర్టిఫికెట్స్, మెడల్స్ అందిస్తామన్నారు. పోటీ పరీక్ష కోసం లీడ్ లైఫ్ హ్యాపీలీ అనే ఆప్ ద్వారా ఆన్ లైన్లో పోటీ పరీక్ష అవగాహన , ఎలాంటి ప్రశ్నలు అడుగుతారనే అంశాలపై ఆప్ ద్వారా ఆన్ లైన్ తరగతులు నిర్వహిస్తామన్నారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ఉపాధ్యాయులు పిల్లలకు అవగాహన కల్పించాలని కోరారు . కార్యక్రమం లో జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్ రామస్వామి, నిర్వాహకులు కోణం శ్రీకాంత్, చంద్రం, బాలకృష్ణ,రమేష్, దేవేందర్ లు పాల్గొన్నారు.

